TGTEL/25/A0827

# ప్రజా దివాన్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9000281049

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 249 | మంగళవారం 01-09-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

# దేశ ప్రజలారా..

## ఈ మూడు అంశాలు గుర్తుంచుకోండి: ప్రధాని మోదీ



- స్వదేశీ వస్తువులనే కొనండి
- అవసరం లేకుండా విదేశీ పర్యటనలు వద్దు
- అవసరం లేకపోతే బంగారం కొనొద్దు
- ఏప్రిల్--జూన్‌లో భారత్ వృద్ధి 7.8%
- సంక్షోభాల మధ్యా భారత్ పురోగతి
- విదేశీ డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు దూరంగా ఉండండి
- భారత్‌లోనే వివాహాలు చేసుకుందాం
- స్థానిక ఉత్పత్తులు, సేవలకు ప్రాధాన్యం ఇవ్వండి
- స్వావలంబనతో వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుదాం
- 140 కోట్ల ప్రజల ఐక్యతే దేశ బలం

2లో

## నీట్ నిరసనలు..

### విద్యార్థులపై కేసులు కొట్టేసిన సుప్రీంకోర్టు



- దేశవ్యాప్తంగా నీట్ నిరసన కేసులు రద్దు
- ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు కీలక నిర్ణయం
- జులై 20--25 మధ్య నమోదైన ఎఫ్ఐఆర్‌లు రద్దు
- తీవ్ర నేర చరిత్ర ఉన్న 2,873 మందిపై కొత్త కేసులకు అనుమతి
- కేంద్రం, ఢిల్లీ పోలీసులకు సుప్రీంకోర్టు ఆదేశం
- ఆత్మహత్య చేసుకున్న నీట్ విద్యార్థుల కుటుంబాలకు పరిహారం
- 3 నెలల్లో పరిహారం అందించాలని ఆదేశం
- సెప్టెంబర్ 5 నిరసనను విరమించుకున్నట్లు జఖ్ఫా వెల్లడి
- సుప్రీంకోర్టు ధర్మాసనానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వం

2లో



## బ్యాంకు ఆడిట్‌లో బయటపడిన రూ.7.40 కోట్ల నకిలీ నోట్లు

- సహారన్‌పూర్ PNB కరెన్సీ చెస్ట్‌లో కలకలం
- సుమారు రూ.7.40 కోట్ల నకిలీ కరెన్సీ గుర్తింపు
- ముగ్గురు బ్యాంకు అధికారులపై కేసు
- ఓ హౌస్‌కీపర్‌పైనా పోలీసుల కేసు
- ముగ్గురు అధికారులను బ్యాంకు సస్పెండ్ చేసింది
- నగదులో రూ.4.30 లక్షలు తగ్గినట్లు గుర్తింపు
- సీసీటీవీలో నగదు తీస్తున్న హౌస్‌కీపర్

2లో

## భారత వైమానిక దళంలో చరిత్ర సృష్టించిన శక్తి శర్మ



- వాయుసేనలో శక్తి శర్మ చరిత్ర
- ఎయిర్ వైస్ మార్షల్‌గా తొలి మహిళ
- వైద్యేతర విభాగంలో అరుదైన ఘనత
- ఎయిర్ హెడ్‌క్వార్టర్స్‌లో కొత్త బాధ్యతలు
- అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా నియామకం

2లో





# రాష్ట్రాభివృద్ధికి మీ సలహాలు, సూచనలు చెప్పండి: సీఎం చంద్రబాబు

### ప్రజల సలహాలు, సూచనలు ఇవ్వాలి -- సీఎం

- పేదలను నిలబెట్టేదే అసలైన సంక్షేమం
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- దీపం పథకంలో 3 ఉచిత సిలిండర్లు
- రాష్ట్రంలో పలు సంస్కరణలకు శ్రీకారం
- వైకాపా పాలనలో రాష్ట్రానికి భారీ నష్టం
- కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిన పెడుతోంది
- త్వరలో మహిళా డ్రైవర్ల వ్యవస్థ
- వడ్డెరలకు మైనింగ్ లీజులు
- గౌడ్‌లకు మద్యం షాపుల కేటాయింపు
- దేశంలో ఎక్కడా లేనివిధంగా పింఛన్లు

మొగల్తూరు: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ఇంకా బాగా జరగాలి.. అందుకోసం సలహాలు, సూచనలు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరులో ఏర్పాటుచేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమం పేదవాడిని నిలబెట్టాలి.. తాత్కాలిక ఉపశమనం ఉండాలన్నారు.

"ఆడ బిడ్డలు ఎక్కడికి వెళ్లాలన్నా.. ఉచిత బస్సులు తెచ్చాం. దీపం పథకం ద్వారా 3 సిలిండర్లు ఇస్తున్నాం. పేదల సేవ కోసమే మొగల్తూరు వచ్చాను. సీఎం స్థాయిలో అనేక మార్పులు చేశాను. ఎంత సేవ చేసినా మీ రుణం తీర్చుకోలేను. అనేక సంస్కరణలకు నాంది పలికాం.. ప్రజా చైతన్య కార్యక్రమాలు తెచ్చాం. ఎన్నికల్లో మీరిచ్చిన తీర్పును ఎన్నటికీ మర్చిపోలేను. వైకాపా హయాంలో రాష్ట్రానికి కోలుకోలేని నష్టం జరిగింది. కూటమిగా ఏర్పడి రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడుతున్నాం. 45 సంవత్సరాలుగా వెనుకబడిన వర్గాలు తెదేపాని అంటిపెట్టుకునే ఉన్నాయి. ఆర్టీసీలో మహిళా కండక్టర్ల వ్యవస్థను తీసుకొచ్చాం.

పేజి 2లో ▶

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట



హైదరాబాద్: హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్ కేసులో ఆయనపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. రంగనాథ్‌ను తప్పించి మరో అధికారిని నియమించాలని సింగిల్ జడ్జి గతంలో తీర్పు ఇచ్చారు. దీనిపై రంగనాథ్ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేశారు. ఆ పిటిషన్‌పై నేడు విచారణ జరిగింది. హైడ్రా కమిషనర్ తరఫున హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు మాజీ సీజే జస్టిస్ రాజీవ్ శక్దర్ వాదనలు వినిపించారు.

## 'అక్షర ఆంధ్ర'తో సత్ఫలితాలు:

### మంత్రి నారా లోకేశ్

- 'అక్షర ఆంధ్ర'కు సత్ఫలితాలు
- వచ్చే సెప్టెంబర్ నాటికి సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యం
- అక్షరాస్యత 72.6% నుంచి 82.1%కి పెరుగుదల
- 25 లక్షల మంది అక్షరాస్యులుగా మారారు
- 11 శాఖల సమన్వయంతో కార్యాచరణ
- ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం
- బడిబయట పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలి
- ఉపాధ్యాయుల హాజరు 98.97%
- విద్యార్థుల హాజరు 85.41% నుంచి పెంచాలి

2లో



## కాంగ్రెస్ అధిష్ఠానం పిలుపు.. ఢిల్లీకి మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్: తెలంగాణ మంత్రి కొండా సురేఖ ఢిల్లీకి బయల్దేరారు. కాంగ్రెస్ అధిష్ఠానం పిలుపు నేపథ్యంలో ఆమె వెళ్లారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సురేఖ సమావేశం కానున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అపాయింట్‌మెంట్‌ను కూడా ఆమె కోరారు.

2లో

## జిల్లా కలెక్టర్లకు రెడ్ క్రాస్ అవార్డులను అందజేసిన గవర్నర్




- ఐఆర్‌సీఎస్ వార్షిక సమావేశానికి గవర్నర్ హాజరు
- 7 జిల్లాల కలెక్టర్లకు రెడ్‌క్రాస్ అవార్డులు
- మానవతా సేవలకు కలెక్టర్లకు అభినందనలు
- రూ.8.50 కోట్లతో 'మీ ఇంటికి మీ డాక్టర్'

2లో

## విజయసాయిరెడ్డిని సజ్జల కొట్టింది నిజమే:

### కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



2లో

## తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి:



2లో

# సంపాదకీయం

## హిమాలయ 'సునామీ'కి బాధ్యులెవరు?

నేపాల్‌ను విషాదసీమగా మార్చివేసిన మహా విపత్తు అది. హిమాలయ మంచుకొండల మీది హిమనీనదాలు కరిగిపోయాయి. నిటారుకొండలు తమ గర్వాన్ని వీడి కూలిపోయాయి. నదులు వరద జలాలతో పోటెత్తాయి. అనూహ్యమైన జలప్రళయమది. హిమాలయ ప్రాంతాల్లో సంభవించిన ఈ విపత్తు అసాధారణమైనది. విపత్తు దృశ్యాలు భయానకమైనవి. దశాబ్దానికి పైగా అంతర్జాతీయ వాతావరణ విధానంపై కృషి చేస్తున్న నేపాలీ పౌరుడిగా నేను ఈ విపత్తుకు తీవ్రంగా కలత చెందాను. ఆవేదనకు మించిన ఆగ్రహం నన్ను కుదిపివేసింది. ఇటువంటి ప్రళయం విరుచుకుపడవచ్చని శాస్త్రవేత్తలు అనేక సంవత్సరాలుగా హెచ్చరిస్తూనే ఉన్నారు. ప్రపంచ వాతావరణ కార్యాచరణలో జాప్యమే ఈ జల ప్రళయం, సందేహం లేదు. హరితగృహ వాయు ఉద్గారాలను తగ్గించి, భూ తాపాన్ని పరిమితం చేయడమే లక్ష్యంగా ఉన్న ప్రపంచ వాతావరణ కార్యాచరణ విషయంలో ప్రపంచ దేశాల ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరిస్తే ఇటువంటి ప్రళయం జరిగేదేనా? ఆగస్టు 26న మంచు, నీరు, బండరాళ్లు, బురదతో కూడిన రాకాసివరద అశేష ప్రజలను కకావికలు చేసింది. లక్షలాది గృహాలను ధ్వంసం చేసింది, మార్కెట్లు, వంతెనలు, రోడ్లు రూపు లేకుండా పోయాయి. ఇటు నేపాల్‌లోను, అటు టిబెట్‌లోను విద్యుదుత్పాదన కేంద్రాలు కొట్టుకుపోయాయి. వందలాదిమంది మరణించగా, జాడలేకుండా పోయినవారు వేల సంఖ్యలో ఉన్నారు. అనూహ్య వేగంతో ఈ విధ్వంసం చోటుచేసుకున్నది. పర్వతాగ్రాలపై మొదలైన విపత్తు క్షణాల్లో దిగువ ప్రాంతాలకు వ్యాపించింది. ఈ విపత్తు ఒక వాస్తవాన్ని స్పష్టంగా ఎత్తిచూపింది: నేపాల్‌కు మరింత బలమైన ముందస్తు విపత్తు హెచ్చరిక వ్యవస్థలు, హిమనీనదాల, అస్థిర కొండవాలుల నిరంతర మెరుగైన పర్యవేక్షణ, నేపాల్, టిబెట్‌లో ఉమ్మడి జలవనరుల పరివాహక ప్రాంతాలు ఉన్నందున ఈ రెండు హిమాలయ ప్రాంతాల మధ్య సరిహద్దు సమాచార మార్పిడి, మరీ ముఖ్యంగా ప్రాకృతిక విపత్తుల సన్నద్ధతలో భారీ ఎత్తున నిధుల వినియోగం అత్యవసరం.

నేపాల్‌లో మెరుపు వరదలు ఒక మౌలిక వాస్తవాన్ని బహిర్గతం చేశాయి: సమస్య ముందస్తు హెచ్చరికల వ్యవస్థ లేకపోవడం కాదు; వాతావరణ సంక్షోభం సృష్టిస్తున్న ప్రమాదాలు ఊహింపదగిన విపత్తులకు భిన్నంగా ఉంటున్నాయి; ఫలితంగా హెచ్చరిక వ్యవస్థలు ఆ అనూహ్య అపాయాల సంభవాన్ని గ్రహించలేకపోతున్నాయి. హిమాలయ పర్వతాల పరివేష్టిత భోటేకోశి నదీ తీరస్థ ప్రాంతాలను ముంచివేసిన వరదే అందుకొక ఉదాహరణ. బురద, కొండరాళ్లతో ఆకస్మికంగా విరుచుకుపడిన ఆ వరద నది ఎగువ ప్రాంతంలోని హైడ్రాలాజికల్ కేంద్రాలను, నీటి మట్టాల పెరుగుదలను కనిపెట్టి హెచ్చరికలను జారీ చేయక ముందే ధ్వంసం చేసింది. క్రమంగా పెరిగే నీటి మట్టాల పెరుగుదలను కనిపెట్టేందుకు ఆ హెచ్చరిక వ్యవస్థను రూపొందించారు. అయితే ఆగస్టు 26న సంభవించిన రాకాసి వరద ఆ హెచ్చరిక వ్యవస్థను ముందుగానే సమూలంగా ధ్వంసం చేసింది. ఇదెలా జరిగింది? శాస్త్రవేత్తల ప్రాథమిక అంచనా ప్రకారం, ఒక భారీ హిమనీనదం కూలిపోవడం కారణంగా ఇది సంభవించింది. పర్వతాల పై భాగంలో జరిగిన ఈ సంఘటన దిగువ ప్రాంతాలలో హింసాత్మక వరదకు దారితీసింది. ఈ క్రమం తీరుతెన్నులను కచ్చితంగా నిర్ధారించేందుకు ఇంకా అధ్యయనాలు జరుగుతున్నాయి. అంతిమంగా శాస్త్రవేత్తల వివరణ ఏమైనప్పటికీ వేడెక్కిన పర్వత ప్రాంతాలలో ప్రమాదాలు ఎంత త్వరితంగా మహావిపత్తులుగా పరిణమిస్తాయనేదానికి ఈ సంఘటనే తిరుగులేని నిదర్శనం. స్పష్టంగా చెప్పాలంటే విపత్తును పసిగట్టడానికి ఉద్దేశించిన సాధనాలే దానివల్ల పనిచేయకుండా పోయాయి. ఈ వ్యత్యాసం చాలా ముఖ్యమైనది. గతంలో సంభవించిన వరదలను బట్టి రూపొందించిన ముందస్తు హెచ్చరిక వ్యవస్థ భవిష్యత్తులో తీవ్రమైన విపత్తుల ముందు సరిపోనిదిగా మిగలవచ్చు. అంతమాత్రాన ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు నిష్ప్రయోజనకరమని భావించనవసరం లేదు. అయితే వాటి పరిమితులను మనం గుర్తించాలి, అంగీకరించాలి.

వాతావరణ అనుసరణ (వాతావరణ మార్పు, దాని ప్రభావాలకు అనుగుణంగా నష్టాన్ని తగ్గించడానికి సర్దుబాటు చేసుకునే ప్రక్రియ)కూ పరిమితులున్నాయి. మౌలిక సదుపాయాలను పటిష్ఠపరచుకోవడం, విపత్తుల నెదుర్కొనే సంసిద్ధతను మెరుగుపరచుకోవడం, జీవనాధారాలకు రక్షణ కల్పించడం మొదలైన చర్యలతో అటువంటి సర్దుబాటుకు నేపాల్ చాలా సంవత్సరాలుగా చురుగ్గా ప్రయత్నిస్తున్నది. అయితే వాతావరణ సంక్షోభానికి చారిత్రకంగా బాధ్యత ఉన్న పారిశ్రామిక సంపన్న దేశాల నుంచి నేపాల్‌కు తగు ఆర్థిక సహాయం లభించనే లేదు. తీవ్రమవుతున్న వాతావరణ ప్రమాదాలను, వినాశనకర వరదలను ఎదుర్కోవడానికి నేపాల్‌కు అంతర్జాతీయ సహకారం అత్యవసరం. ఎందుకంటే హిమాలయ ప్రాంతాల్లో సంభవించే ప్రాకృతిక విపత్తులు జాతీయ సరిహద్దులకు ఆవల ఉద్భవిస్తాయి. కనుక సంబంధిత దేశాల మధ్య సహకారం, సకాలంలో సమాచార మార్పిడి ఉండి తీరాలి.

నేపాల్ ప్రాంతపు హిమాలయాలు వేగంగా మారుతున్నాయి. హిమనీనదాలు క్షీణిస్తున్నాయి. భూతాపం హిమాలయ ప్రాంతాల సుస్థిర పరిస్థితులను వేగంగా మార్చివేస్తోంది. ఈ సంక్షోభ పరిస్థితులు మరింత తీవ్రతరం కాకుండా నివారించడమే మొదటిపని కావాలి. దశాబ్దాలుగా శిలాజ ఇంధనాల ఆధారిత అభివృద్ధి నుంచి అత్యధికంగా ప్రయోజనం పొందిన పారిశ్రామిక సంపన్న దేశాలకు కాలుష్యకారక ఉద్గారాలను వేగంగా తగ్గించాల్సిన ప్రత్యేక బాధ్యత ఉంది. ఆ బాధ్యతను సమర్థంగా నిర్వహించేందుకు అవసరమైన ఆర్థిక వనరులు, సాంకేతికతలు ఆ దేశాలకు సమృద్ధిగా ఉన్నాయి. శిలాజ ఇంధనాల నుంచి పునరుత్పాదక ఇంధనాల వినియోగానికి వారు శీఘ్రగతిన పరివర్తన చెంది తీరాలి. అది ఆవశ్యక న్యాయబద్ధమైన మార్పు. అయితే సంపన్న దేశాలు ఈ మార్పు దిశగా ప్రస్థానించడం లేదన్నది ఒక కఠోర సత్యం.

ఈ పరిస్థితుల నుంచి నేపాల్ విధిగా ఒక పాఠాన్ని నేర్చుకోవాలి. వాతావరణ సంక్షోభానికి కారణమైన ఆర్థికాభివృద్ధి నమూనాను అనుకరించకూడదు. ఒక భిన్నమైన వ్యవస్థను నిర్మించుకునే అవకాశం తనకు ఉందనే వాస్తవాన్ని నేపాల్ గుర్తించాలి. అభివృద్ధి పేరిట సహజ వనరులను విచక్షణారహితంగా ఉపయోగించుకోవడాన్ని నిలిపివేయాలి. ప్రజల జీవనోపాధులకు, పర్యావరణ సమతౌల్యతకు ప్రాధాన్యమిచ్చే ఆర్థిక వ్యవస్థను నిర్మించుకోవాలి. కాలుష్యకారక వాయువుల ఉద్గారాలలో నేపాల్ వాటా చారిత్రకంగా ఎప్పుడూ 0.1శాతం కంటే తక్కువగా ఉంటోంది. నేపాల్ తలసరి ఉద్గారాలు ప్రపంచంలోనే చాలా తక్కువ. అయినప్పటికీ తాను సృష్టించని, వాతావరణ సంక్షోభానికి ఆ దేశం అధిక మూల్యం చెల్లిస్తోంది. ఇది న్యాయవిరుద్ధం కాదూ? వాతావరణ మార్పుల ఫలితంగా అనివార్యమవుతున్న ఆర్థిక, ఆర్థికేతర నష్టాల నుంచి కోలుకునేందుకు

## భారత వైమానిక దళంలో చరిత్ర సృష్టించిన శక్తి శర్మ

మొదటిపేజీ తరువాయి

భారత వైమానిక దళంలో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. సాయుధ దళాల్లో ఎయిర్ వైస్ మార్షల్ లేదా దానికి సమానమైన హోదాను పొందిన మొట్టమొదటి మహిళా అధికారిగా (వైద్యేతర విభాగంలో) ఎయిర్ వైస్ మార్షల్ శక్తి శర్మ నిలిచారు. వాయుసేన ఈమేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. మంగళవారం ఆమె దిల్లీలోని ఎయిర్ హెడ్‌క్వార్టర్స్‌లో అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్ (విద్య)గా బాధ్యతలు స్వీకరించారని తెలిపింది. గతంలో ఆమె ఎయిర్ కమోడోర్ హోదాలో ఉండేవారని పేర్కొంది.

శక్తి శర్మ 1994లో ఐఏఎఫ్ విద్యావిభాగంలో నియమితులయ్యారు. వైమానిక దళ శిక్షణ సంస్థలు, ఫీల్డ్ స్టేషన్లు, కమాండ్ హెడ్ క్వార్టర్స్, ఎయిర్ హెడ్ క్వార్టర్స్‌లలో విభిన్న బాధ్యతలు నిర్వర్తించారు. ఐఐటీ కాన్పూర్, పుణె విశ్వవిద్యాలయంలో 'ఐఏఎఫ్ చైర్స్ ఆఫ్ ఎక్సలెన్స్'ను నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించారు. త్రివిధ దళాల నుంచి సైనిక పాఠశాలకు ప్రిన్సిపల్‌గా పనిచేసిన మొదటి మహిళా అధికారిగానూ గతంలో చరిత్ర సృష్టించారు. మూడు దశాబ్దాలకుపైగా విశిష్ట సేవలతో ఆమె అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారని వాయుసేన తెలిపింది.

## విజయసాయిరెడ్డిని సజ్జల కొట్టింది నిజమే:

మొదటిపేజీ తరువాయి

నెల్లూరు (నగర పాలక సంస్థ): 'దేశవిదేశాల నుంచి ఆంధ్రులు వచ్చి ఓట్లు వేసి కూటమిని గెలిపించారు. కూటమి ప్రభుత్వ ఘనవిజయం ఒకచరిత్ర.. వైకాపా ఘోర పరాజయం కూడా చారిత్రకఘట్టం' అని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియా మాట్లాడుతూ.. కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ వైకాపా వికృత రాజకీయం చేస్తుందన్నారు. హిందు మతానికి ఘోర అన్యాయం జరిగిందని ఎలా మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. ఆలయాల్లో రథాలు తగులబడినప్పుడు, విగ్రహాల తలలు తెగ్గొట్టినప్పుడు, సింహాలు చోరీకి గురైనప్పుడు వైకాపా నేతల నోళ్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఏపీని అస్థిరం చేయాలని ఓ భయానక వాతావరణం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పరిశ్రమలు, పెట్టుబడులు రాకూడదని ఫేక్ వీడియోలతో ప్రచారాలు చేస్తే.. చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. వైకాపా క్రెడిట్ చోరీ చూస్తుంటే నాగార్జునసాగర్, సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టులు కట్టింది జగన్ అని చెప్పేట్టు ఉన్నారని ఎద్దేవా చేశారు.

"విజయసాయిరెడ్డి నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ఎంత నీచంగా, ఘోరంగా మాట్లాడారో అందరికీ తెలుసు. విజయసాయిని సజ్జల కొట్టింది నిజమే. మంగళగిరిలో ప్లీనరీ జరిగేటప్పుడు వేదికపై ఎవరితో మాట్లాడించాలనే దానిపై ఇద్దరి మధ్య వివాదం తలెత్తి, మాటామాటా పెరిగి కొట్టింది వాస్తవమే. విజయసాయిరెడ్డి 72 అవమానాలు జరిగాయని చెప్పారు. నాకు ఒక్కడికే తెలిసి మరో ఘోర అవమానం జరిగింది. తన సొంతూరైన తాళ్లపూడికి వచ్చినప్పుడు.. కాకుపల్లి సెంటర్‌లో వంద వాహనాలతో ఘనంగా స్వాగతం పలికారు. దానిపై విజయసాయిని సజ్జల నీచాతినీచంగా దూషించారు. ఆ మాటలు నా నోటితో నేను చెప్పలేను" అని కోటంరెడ్డి తెలిపారు.

## తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి:

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేసిన మంచి కంటే సృష్టించిన విధ్వంసమే ఎక్కువ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు (ఝుతీఅంష్ట్ర ఝుశీ) విమర్శించారు. దీనికి విద్యార్థుల భవిష్యత్తే ప్రత్యక్ష సాక్ష్యమన్నారు. ప్రభుత్వం ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనకు నేటితో వెయ్యి రోజులు పూర్తయ్యాయని పేర్కొంటూ 'ఎక్స్'లో హరీశ్‌రావు పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌పై విమర్శలు గుప్పించారు.

"ప్రతిపక్షాలపై అసత్యాలు ప్రచారం చేయడంపై ఉన్న శ్రద్ధ.. క్షేత్రస్థాయిలో పిల్లలు పడుతున్న గోస మీద ఎందుకు లేదు? ప్రభుత్వం ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజీలు విద్యార్థులను వేధిస్తున్నాయి. కష్టపడి చదువుకున్నా సర్టిఫికెట్లు చేతికి రాక.. అటు ఉద్యోగాలకు, ఇటు పైచదువులకు వెళ్లలేక వారు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ అధిష్ఠానం పిలుపు.. దిల్లీకి మంత్రి కొండా సురేఖ

మొదటిపేజీ తరువాయి

ఇటీవల గీసుకొండలో సీఎం రేవంత్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. కుమార్తె వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని కొండా సురేఖకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ (డీఏసీ) షోకాజ్ నోటీసులు ఇచ్చింది. కమిటీ ఛైర్మన్ మల్లు రవికి ఆమె వివరణ ఇచ్చారు. అనంతరం కొండా సురేఖతో పాటు వనపర్తి వ్యవహారంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై రూపొందించిన నివేదికను అధిష్ఠానానికి టీపీసీసీ పంపింది. ఈ పరిణామాల నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ దిల్లీకి వెళ్లడం.. ఆమె విషయంలో అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోననే ఉత్కంఠ నెలకొంది.

మంత్రివర్గ విస్తరణపై జోరుగా ప్రచారం..

తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై హస్తినలో జోరుగా ప్రచారం జరుగుతోంది. మంత్రివర్గంలో మార్పులు, చేర్పులపై కాంగ్రెస్ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకోవచ్చని రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. నామినేటెడ్ పదవుల భర్తీపైనా నిర్ణయం ఉండే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మంత్రివర్గ విస్తరణ, పదవుల పంపకాల ప్రచారం నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యనేతలు దిల్లీ బాటపట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి కొద్దిసేపటి క్రితమే దిల్లీ చేరుకున్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే అక్కడ ఉన్నారు. అయితే పలువురు నేతలు మాత్రం బుధవారం స్వామినాథన్ ఫౌండేషన్‌కి వైఎస్ అవార్డు ప్రదాన కార్యక్రమం కోసం దిల్లీ వెళ్తున్నట్లు చెబుతున్నారు.

## 'అక్షర ఆంధ్ర'తో సత్ఫలితాలు:

మొదటిపేజీ తరువాయి

అమరావతి: 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. వచ్చే ఏడాది సెప్టెంబర్ నాటికి రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించేలా ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. విద్యాశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. 2024లో 72.6 శాతంగా ఉన్న అక్షరాస్యత.. కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యలతో 82.1 శాతానికి చేరిందని, ఇప్పటివరకు 25 లక్షల మంది అక్షరాస్యులుగా మారారని లోకేశ్ తెలిపారు. మిగిలిన వారిని కూడా అక్షరాస్యులుగా మార్చేందుకు 11 ప్రభుత్వ శాఖల సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలన్నారు. 'అక్షర ఆంధ్ర'లో ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని కోరారు. రాష్ట్రంలో బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని మంత్రి ఆదేశించారు. ఉపాధ్యాయుల హాజరు 98.97 శాతానికి పెరిగిందని, విద్యార్థుల హాజరును కూడా 85.41 శాతం నుంచి మరింత పెంచాలని దిశానిర్దేశం చేశారు.

## జిల్లా కలెక్టర్లకు రెడ్ క్రాస్ అవార్డులను అందజేసిన గవర్నర్

మొదటిపేజీ తరువాయి

విజయవాడ: ఏపీ గవర్నర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ గౌరవ అధ్యక్షుడు జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ మంగళవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఐఆర్‌సీఎస్ 2024-25 వార్షిక సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. బాపట్ల, కృష్ణా, నెల్లూరు, కాకినాడ, పశ్చిమగోదావరి, నంద్యాల, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లకు రెడ్‌క్రాస్ అవార్డులను అందజేశారు. రెడ్‌క్రాస్‌లో వివిధ ప్రధాన మానవతా సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు వనరులను సమీకరించడంలో విశిష్ట సహకారం అందించినందుకు జిల్లా కలెక్టర్లను, రెడ్‌క్రాస్ అవార్డులు పొందిన ఇతర సంస్థలను, అధికారులను గవర్నర్ అభినందించారు.

అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, నంద్యాల, పల్నాడు, తిరుపతి, అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో మూడేళ్లుగా రూ.8.50 కోట్లతో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ వారి సహకారంతో 'మీ ఇంటికి మీ డాక్టర్' పథకం కింద 5 లక్షల కుటుంబాలను దత్తత తీసుకుని రెడ్‌క్రాస్ చేస్తున్న కృషిని గవర్నర్ అభినందించారు. రాష్ట్రంలోని అన్ని కళాశాలలు/విశ్వవిద్యాలయాలలో యూత్ రెడ్‌క్రాస్ యూనిట్‌లను ఏర్పాటు చేయాలని, అకడమిక్ పాఠ్యాంశాల్లో రెడ్‌క్రాస్‌ను అనుసంధానం చేయాలని సూచించారు. యూత్ రెడ్‌క్రాస్ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి దేశంలోనే ఆదర్శంగా నిలిచేందుకు జిల్లా కలెక్టర్ల సహాయాన్ని తీసుకోవాలని రాష్ట్రంలోని రాష్ట్ర, కేంద్రీయ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లను కోరారు.

# దేశ ప్రజలారా..

## ఈ మూడు అంశాలు గుర్తుంచుకోండి:

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం (ఏప్రిల్- జూన్)లో భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు 7.8 శాతంగా నమోదు కావడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అభినందనలు తెలిపిన ఆయన.. గతంలో చేసిన విజ్ఞప్తినే మరోసారి గుర్తుచేశారు. స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలని, విదేశీ ప్రయాణాలు వద్దని, అవసరం లేకుండా బంగారం కొనొద్దని మరోసారి కోరారు. ప్రస్తుతం కిర్గిస్థాన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఇన్‌స్టా వీడియో విడుదల చేశారు.

"దేశ ప్రజలకు అభినందనలు. 7.8% వృద్ధి గొప్ప విషయం. ప్రజల సంకల్ప బలం, కృషికి ఇది నిదర్శనం. ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ ఈ అసాధారణ ఘనతను దక్కించుకుంది. ప్రపంచం యుద్ధంలో మునిగిపోయింది. ఎటుచూసినా యుద్ధ వార్తలే.. సంక్షోభాలే. సరఫరా గొలుసు పూర్తిగా దెబ్బతింది. 2020లో కొవిడ్ తర్వాత నుంచి నేటి వరకు ఎక్కడా స్థిరత్వం కనిపించడం లేదు. అయినా భారత్ పురోగమిస్తోంది" అని మోదీ తన వీడియోలో పేర్కొన్నారు.

**ఉజ్బెకిస్థాన్‌లో భారతీయులకు 30 రోజులు వీసా ఫ్రీ**

"పర్యటనల కోసం విదేశాలకు వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు దూరంగా ఉండండి. 'భారత్‌లోనే వివాహం చేసుకోండి' అనే మంత్రాన్నే మనం పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారాన్ని కొనడం మానుకోండి. స్థానికంగా తయారైన వస్తువులు, సేవలు ఎంత ఎక్కువగా ఎంచుకుంటే.. దేశం అంత ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది. మనం స్వావలంబనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉంటే.. స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యేనాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతామనే విశ్వాసం నాకు ఉంది" అని మోదీ పేర్కొన్నారు.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) అంచనా వేసిన 7 శాతం కంటే ప్రస్తుత వృద్ధి రేటు ఎక్కువ. అమెరికా- ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా అనిశ్చితులు, ఇంధన సరఫరాకు అవరోధాలు వంటి పరిస్థితులను తట్టుకొని భారత ఆర్థిక వ్యవస్థ రాణించడం విశేషం. "ఈ వృద్ధిని దేశ ప్రజలు వేడుకలా నిర్వహించుకోవాలి. అదే సమయంలో వికసిత్ భారత్ దిశగా కృషి చేయాలి. 140 కోట్ల మంది ప్రజల ఐక్యత.. దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుంది" అని ప్రధాని (ప్రవీ వీశీఎఱ) అన్నారు.

## నీట్ నిరసనలు..

### విద్యార్థులపై కేసులు కొట్టేసిన సుప్రీంకోర్టు

మొదటిపేజీ తరువాయి

నీట్ నిరసనలకు సంబంధించి దేశవ్యాప్తంగా విద్యార్థులపై నమోదైన కేసులను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఆర్టికల్ 142 కింద విస్తృత అధికారాలను ఉపయోగించి ఎఫ్ఐఆర్‌లను రద్దు చేసింది. నిరసనలు చేపట్టిన వారిలో తీవ్ర నేర చరిత్ర కలిగి ఉన్న 2,873 మందిపై కొత్తగా కేసుల నమోదుకు కేంద్రం, దిల్లీ పోలీసులకు అనుమతినిచ్చింది. అదేవిధంగా.. ఆత్మహత్య చేసుకున్న నీట్ విద్యార్థుల కుటుంబాలకు మూడు నెలల్లోగా పరిహారం అందించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో సెప్టెంబర్ 5న నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని విరమించుకుంటున్నట్లు సర్వోన్నత న్యాయస్థానానికి కాక్రోచ్ జనతా పార్టీ (జబీూ) తెలిపింది.

సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన సుప్రీం ధర్మాసనం ఎదుట ఈ అంశంపై వాదనలు సాగాయి. జులై 20-25 మధ్య దేశవ్యాప్తంగా నీట్ నిరసనకారులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేసేందుకు సుప్రీంకోర్టు తన అధికారాలను ఉపయోగించాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోరారు. నీట్ రద్దు అనంతరం ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లిస్తామంటూ సీజేపీ ప్రతినిధులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు కేంద్రం కట్టుబడి ఉందని, దీనికి సంబంధించిన విధివిధానాల ఖరారుకు మూడు నెలల సమయం కోరారు. దీనికి అనుమతిస్తూ సుప్రీంకోర్టు ఆ కేసులను కొట్టేసింది.

## బ్యాంకు ఆడిట్‌లో బయటపడిన రూ.7.40 కోట్ల నకిలీ నోట్లు

మొదటిపేజీ తరువాయి



ఉత్తర్‌ప్రదేశ్ సహారన్‌పుర్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లోని (ూచీదీ) కరెన్సీ చెస్ట్‌లో సుమారు రూ.7.40 కోట్ల నకిలీ నోట్లు బయటపడ్డాయి. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు బ్యాంకు అధికారులతో పాటు ఓ హౌస్‌కీపర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో పీఎన్‌బీ సీనియర్ డివిజనల్ మేనేజర్ రవి కుమార్ కేస్, కరెన్సీ చెస్ట్ మేనేజర్లు సుశీల్ శర్మ, అమిత్ కుమార్‌లను బ్యాంకు సస్పెండ్ చేసింది.కరెన్సీ చెస్ట్ నుంచి బ్యాంకు ప్రధాన కార్యాలయానికి పంపిన నగదులో రూ.4.30 లక్షలు తగ్గినట్లు అధికారులు గుర్తించారు. దీంతో పీఎన్‌బీ మేరఠ్ శాఖకు సమాచారం అందించారు. వెంటనే బ్యాంకు నోడల్ అధికారి అరుణ్ కుమార్ అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. సీసీటీవీ దృశ్యాలను పరిశీలించగా.. విశాల్ కుమార్ అనే పార్ట్‌టైమ్ హౌస్‌కీపర్ నోట్ల కట్టల నుంచి నగదు తీస్తున్నట్లు గుర్తించారు. దీంతో బ్యాంకు అధికారులు కరెన్సీ చెస్ట్‌లో ప్రత్యేక ఆడిట్ నిర్వహించారు. ఇందులో పలు అవకతవకలతో పాటు సుమారు రూ.7.40 కోట్ల విలువైన నకిలీ కరెన్సీ ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి ప్రత్యేక విచారణ బృందాన్ని (ూ×ు) ఏర్పాటు చేసినట్లు డీఐజీ అభిషేక్ తెలిపారు. ఈ నకిలీ కరెన్సీని ఎవరు చేర్చారనే విషయంపై దర్యాప్తు కొనసాగుతోంది

## రాష్ట్రాభివృద్ధికి మీ సలహాలు, సూచనలు చెప్పండి: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

త్వరలో మహిళా డ్రైవర్ల వ్యవస్థను తీసుకొస్తాం. వడ్డెర సమాజిక వర్గానికి మైనింగ్ లీజులు పెట్టాం. గౌడ్ కులానికి మద్యంషాపులు కేటాయిస్తున్నాం. డీఎస్సీపై వైకాపా 350 కేసులు వేసింది. వైకాపా చేస్తోన్న ప్రచారాన్ని డీఎస్సీ ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పింఛన్లు పెంచాం. పేదల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. పేదలకు చేయూతనిస్తే ఏదైనా సాధించే సత్తా ఉంటుంది" అని చంద్రబాబు అన్నారు.

వైకాపా నేతలకు ఓటమి భయం పట్టుకుంది

స్థానిక ఎన్నికల్లో ఎన్డీఏ విజయం సాధించనున్నట్లు అన్ని సర్వేలూ చెబుతున్నాయని సీఎం తెలిపారు. వైకాపా నేతలకు ఓడిపోతామనే భయం పట్టుకుందన్నారు. అందుకే ఏకగ్రీవాలు జరిగితే వదిలిపెట్టనంటూ గొడ్డలి పార్టీ నాయకుడు ఆ పార్టీ నేతలకు చెబుతున్నారని మండిపడ్డారు. ప్రజలు ఏకగ్రీవాలు చేస్తే మీరేం చేస్తారని వైకాపా నేతలను చంద్రబాబు ప్రశ్నించారు. "గ్రామాల్లో కావాల్సింది గొడవలు కాదు.. ఐకమత్యం. మండలాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఆయారాం.. గయారాం సంస్కృతికి చెక్ పెట్టేందుకే ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహిస్తున్నాం. స్థానిక ఎన్నికలు జరిగితే చిత్తుచిత్తుగా ఓడిపోతామనే భయంతో వైకాపా నేతలు 'సర్' పేరిట హైకోర్టుకు వెళ్లారు. ఎన్నికలు నిర్వహించకపోతే ఆర్థిక సంఘం నుంచి నిధులు నిలిచిపోతాయి" అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో చదువుకోవడానికి వెళ్లి యువతి మిస్సింగ్

- చందుర్తి పోలీసులకు తండ్రి ఫిర్యాదు
- హైదరాబాద్ వెళ్తున్నానని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్..
- నర్సింగాపూర్ యువతి ఆచూకీ కోసం గాలింపు
- సినారే లైబ్రరీకి వెళ్లిన యువతి అదృశ్యం: కేసు నమోదు చేసిన చందుర్తి ఎస్ఐ రమేష్

చందుర్తి మండలం / సెప్టెంబర్ 01 ప్రజాదివాస్




చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గుర్రం ధరణిజ (21) అనే యువతి అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఆమె రోజూ మాదిరిగానే సిరిసిల్లలోని సినారే లైబ్రరీలో చదువుకోవడానికి వెళ్తుండేది. ఈ క్రమంలో ఆగస్టు 30వ తేదీ ఉదయం 9:00 గంటలకు ఇంట్లో చెప్పి లైబ్రరీకి వెళ్లిన ధరణిజ, సాయంత్రం సమయంలో తల్లికి ఫోన్ చేసి తాను హైదరాబాద్ వెళ్తున్నానని తెలిపింది. ఆ తర్వాత కొద్దిసేపటికే ఆమె తన మొబైల్ ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేసింది. ఆమె ఎంతకీ ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు బంధువులు, తెలిసిన వారి వద్ద గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. దీంతో యువతి తండ్రి గుర్రం మల్లేశం మంగళవారం చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, అదృశ్యమైన యువతి ఆచూకీ కనుగొనేందుకు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు ప్రారంభించినట్లు చందుర్తి ఎస్ఐ జె. రమేష్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు

- ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటు హక్కు వినియోగించిన విద్యార్థులు
- నాయకత్వ లక్షణాల పెంపుదలకే ఎన్నికల నిర్వహణ: డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ

వేములవాడ / సెప్టెంబర్ 01 ప్రజాదివాస్

వేములవాడలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రజాస్వామ్య విలువలు, పౌర బాధ్యతలు, నాయకత్వ లక్షణాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ ఎన్నికలను నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో విద్యార్థులు క్రమశిక్షణతో వరుసలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రత్యక్ష




ఎన్నికల వాతావరణాన్ని తలపించేలా పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. ఓటింగ్ విధానం, నాయకులను ఎన్నుకునే ప్రక్రియపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ప్రశాంతి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. ధృతాయుతమైన నాయకులను ఎన్నుకునే సంస్కారం చిన్నతనం నుంచే అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ మాట్లాడుతూ స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికల ద్వారా విద్యార్థుల్లో నిర్ణయాత్మక శక్తి, జవాబుదారీతనం, నాయకత్వ ప్రతిభ మరియు ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో సమాజానికి బాధ్యతగల పౌరులుగా ఎదగడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఎన్నికల నిర్వహణను ఉపాధ్యాయులు, ఎన్నికల కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. పోటీలో పాల్గొన్న అభ్యర్థులను, ఓటు హక్కు వినియోగించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వార్తను మరింత ఆకర్షణీయమైన ప్రధాన శీర్షికలు, సబ్‌హెడింగ్‌లు, పేపర్ కాలమ్ స్టైల్‌లో కూడా మార్చి ఇవ్వగలను.

# కాంగ్రెస్ వైఫల్యాలపై నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు: జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

- హామీలు అమలు చేసేవరకు పోరాడతాం.. నేటి నుంచి నిరసనలు: బీఆర్ఎస్ నేతలు
- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ప్రెస్ మీట్.. కాంగ్రెస్ వైఫల్యాలపై సమరభేరి

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 01 ప్రజాదివాస్




తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఏ ఒక్క హామీని నెరవేర్చలేకపోయిందని విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాలు, నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా, ఆసరా పింఛన్ల పెంపుతో పాటు ప్రకటించిన 6 గ్యారంటీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. గ్రామ స్థాయి నుంచి ప్రారంభమయ్యే ఈ పోరాటంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో నాఫ్స్‌కోబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకుడు బొల్లి రామ్మోహన్, సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద ఉద్యోగుల నల్ల బ్యాడ్జీల నిరసన

- రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో భోజన విరామ నిరసన
- హామీలు నెరవేర్చకపోతే ఈ నెల 10న 'చలో హైదరాబాద్': జేఏసీ నాయకుల హెచ్చరిక
- అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఉద్యోగ సంఘాల నాయకులు

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 01 ప్రజాదివాస్

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఉద్యోగులు పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా మంగళవారం భారీ నిరసన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ప్రాంగణంలో భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ చైర్మన్ ఎలుసాని ప్రవీణ్ కుమార్, కన్వీనర్ సయ్యద్ జబీ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలనే తాము అమలు చేయాలని కోరుతున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు కావస్తున్నా ఉద్యోగుల సమస్యలు నెరవేరలేదని, 6 డీఏలు, రూ. 10 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లోనే ఉన్నాయని వాపోయారు. అలాగే నూతన పీఆర్సీ, హెల్త్ కార్డుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, ఇందులో భాగంగా ఈ నెల 10న 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని జిల్లా అదనపు కలెక్టర్ జి. నగేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో






టిజిఓ, టిఎన్జిఓ, ఉపాధ్యాయ, హెడ్‌మాస్టర్ల, కలెక్టరేట్, పెన్షనర్ల సంఘాల నాయకులు గాజుల సుదర్శన్, ఎం.డి. రియాజ్, బొల్గం సాగర్, అహ్మద్ అబ్దుల్ రసూల్, వి. చంద్రకళ, ఎ. కవిత, ఎల్. మోతిలాల్, జి. అనిల్ కుమార్, ఆర్. శేఖర్, గోపి, పుష్పలత, రాజు, జయంత్ కుమార్, లక్ష్మణ్, సాయికిరణ్, ప్రవీణ్, శివ, కార్తీక్, రాజేష్, నరేందర్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పుల్ల రవీందర్‌పై హత్యాయత్నం దారుణం: నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా/ సెప్టెంబర్ 01 ప్రజాదివాస్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలానికి చెందిన దళిత జర్నలిస్ట్ పుల్ల రవీందర్‌పై జరిగిన హత్యాయత్నాన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ - జాక్ (జీూజ) తీవ్రంగా ఖండించింది. బాధితునికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు జాక్ నాయకులు వినతి పత్రం అందజేశారు. గత నెల 16న ముకిరాల మధువంశీ కృష్ణ, మెంగని నటరాజ్, బొజ్జం వేణు తదితరులు రవీందర్ ఇంట్లోకి చొరబడి ఆయనపై, అడ్డువచ్చిన




ఆయన భార్యపై విచక్షణా రహితంగా దాడి చేశారని నాయకులు తెలిపారు. దాడుల్లో తీవ్రంగా గాయపడిన రవీందర్ ప్రస్తుతం ఆస్పత్రిలో కోలుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాక్ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ మాట్లాడుతూ... నిందితులందరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సహా హత్యాయత్నం (307) కేసులు నమోదు చేయాలని, పరారీలో ఉన్న మహేష్, ప్రశాంత్, రాజేష్‌లను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బాధితునికి ప్రభుత్వం తరపున ఎక్స్-గ్రేషియా, ఉచిత వైద్య సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులతో పాటు జాక్ జిల్లా కన్వీనర్ చరణ్ గౌడ్, నాయకులు అశోక్, వంశీ, రాజ్ కుమార్, భీమ్ ప్రకాష్, అమర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ అమ్మవార్ల ఆలయాల్లో భక్తుల కిటకిట: ఘనంగా బోనాల సమర్పణ

వేములవాడ / సెప్టెంబర్ 01 ప్రజాదివాస్



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయాలైన శ్రీ బద్ది పోచమ్మ, గ్రామ దేవత శీతల దేవి ఆలయాలు మంగళవారం భక్తులతో కిటకిటలాడాయి. మంగళవారం పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళా భక్తులు అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి, ఒడిబియ్యం, చీర-సారె, బెల్లం సాకలు, పట్నాలతో తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లు, తాగునీరు, ప్రసాద వితరణ వంటి ఏర్పాట్లను ఆలయ ఏఈవో నాగుల మహేష్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకురాలు వెంకటలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.(ఈ వివరాలను ఆలయ పీఆర్ఓ పెరిక శ్రీనివాస్

# వేములవాడలో తప్పిన ఘోర ప్రమాదం.. గ్యాస్ గోదాం వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టిన కారు

- అదుపుతప్పి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టిన కారు.. కూలిన ఒక భాగం
- ఎయిర్‌బ్యాగ్‌లు ఓపెన్ కావడంతో భక్తులకు తప్పిన ముప్పు..

వేములవాడ / సెప్టెంబర్ 01 ప్రజాదివాస్



కొండగట్టు అంజన్న దర్శనం ముగించుకుని హైదరాబాద్ తిరుగు ప్రయాణమైన భక్తుల కారు వేములవాడ పట్టణంలోని ఇండియన్ గ్యాస్ గోదాం సమీపంలో అదుపుతప్పి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అతి వేగంతో ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రభావానికి ట్రాన్స్‌ఫార్మర్‌లో ఒక భాగం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో కారులోని ఎయిర్‌బ్యాగ్‌లు వెంటనే ఓపెన్ కావడంతో అందులో ఉన్న ప్రయాణికులకు తృటిలో ఘోర ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. కారులో ఉన్న వారికి స్వల్ప గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి దర్యాప్తు చేస్తున్నారు.

# పల్లగుట్ట పైన రౌండ్ టేబుల్ సమావేశం



ముస్తాబాద్/ ఆగస్టు 30 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని నామాపూర్ గూడూరు గ్రామాల మధ్యన గల పల్లగుట్టను కాపాడాలని పల్లగుట్ట పరిరక్షణ కమిటీ మాజీ సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు బి ఎస్ పి రాష్ట్ర నాయకులు సాకలి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 11 గంటలకు పళ్ళగుట్ట పైన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ స్టేట్ ఉపాధ్యక్షులు అంబాటి జోజిరెడ్డి, భూసంరక్షణ సంఘం కో కన్వీనర్ మార్వాడి సుదర్శన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ సిఐటియు రాష్ట్ర నాయకులు గీస భిక్షపతి గూడూరు గ్రామ కుల సంఘాల నాయకులు యువత పాల్గొన్నారు ఈ సందర్భంగా జోజి రెడ్డి మాట్లాడుతూ గూడూరు నామాపూర్ గ్రామాలకు గుండెకాయల ఉన్నటువంటి పల్లగుట్టను కాపాడుకోవడానికి రెండు పార్టీలలో కీలకంగా ఉన్నటువంటి రాజకీయ నాయకులు నామాపూర్ వాస్తవ్యులు కేకే మహేందర్ రెడ్డి, సిరిసిల్ల శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామారావు, గ్రామ ప్రజల అభివృద్ధికి వన్యసంపదను కాపాడడానికి గ్రామా ప్రజలు ఉద్యమాలు చేస్తుంటే రాజకీయ నాయకులు నిమ్మకు నీరెత్తినట్లుగా మౌనం పాటించడం ఏమిటని.?ప్రజాస్వామ్యంగా ఎన్నికైన నాయకులు ప్రజల పక్షాన నిలబడి పళ్ళ గుట్టను పరి రక్షణ కొరకు ప్రజలతో మమేకమై పల్లగుట్టను పరిరక్షణలో కేటీఆర్ కీలకపాత్ర పోషించాలని 10 సంవత్సరాల బిఆరెస్ పాలనలో చెట్లను పెంచాలని హరితహారం పేరిట గుట్టలపై చెట్లను నాటించి వన సంపదను పెంపొందించిన పల్లగుట్టపై మైనింగ్ పనులు నిర్వహిస్తామంటే మీరు ఊరుకుంటారా భూగర్భ జలాలు పెరగాలని గుట్టల చుట్టూ కాంటూర్ కందకాలను తవ్వించి ఈనాడు సాగునీరు త్రాగునీరుకు కొదవ లేకుండా కాపాడిన పల్లగుట్ట తరిగిపోయే పరిస్థితులు మైనింగ్ అనుమతులు ఎలా వచ్చాయి వాటిని రద్దు చేసే బాధ్యత కేటీఆర్ పై ఉందని అలాగే నామాపూర్ గ్రామ వాస్తవ్యులు హైకోర్టు అడ్వకేట్ కేకే మహేందర్ రెడ్డి మీరు ఈనాటి ప్రభుత్వంలో ఉన్నారు పల్లగుట్ట మైనింగ్ పనులు చేయడం వలన గ్రామ ప్రజలతో పాటు వన్య సంపద జంతువులు పశు వులు జీవరాసులు నాశనము అయ్యే పరిస్థితి ఏర్పడిందని గుట్టల వలన ప్రశాంతమైన వాతావరణం ఎడారులుగా మారకుండా పల్లగుట్టను కాపాడాలని మైనింగ్ అనుమతుల విషయంలో ఏమైనా న్యాయపరమైన సమస్యలను ఉంటే మైనింగ్ పనులు రద్దు చేసే విధంగా మహేందర్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా సిపిఐ మాజీ జిలా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ నామాపూర్ శివార్ సర్వేనెంబర్ 410 లోని పల్లగుట్ట మైనింగ్ తవకాలతో కనుమార్గ పరిస్థితి కనిపిస్తుంది గతంలో మైనింగ్ లీజుకు తీసుకునే ప్రయత్నం అప్పట్లో తవ్వకాలను పలు గ్రామాల ప్రజల ప్రజా పోరాటాల ద్వారా నిలిపివేయడం జరిగింది ప్రస్తుతం సుమారు నాలుగున్నర ఎకరాలకు ప్రభుత్వ అనుమతులు తీసుకొని పల్లగుట్టను గుల్ల చేసే విధంగా కాంట్రాక్టర్ ముందుకు రావడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం పల్లగుట్ట కేవలం మట్టి రాళ్లగుట్ట కాదు గూడూరు గ్రామానికి సహజ రక్షణగా స్థానిక పర్యవరణానికి ఆధారంగా ఉన్నది గుట్టను పూర్తిగా తొలగిస్తే భూగర్భ జలాలపై ప్రభావం పడటంతో పాటు పల్లె జీవజాలం వన్యప్రాణులు వృక్ష సంపదకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది ప్రభుత్వానికి పెద్దగా ప్రయోజనం లేకపోయినా గ్రామానికి మాత్రం తీవ్రంగా నష్టం కలిగించే విధంగా పల్లగుట్ట తవ్వకాలు జరుగుతున్నాయి అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి అనుమతులను పరిశీలించి పల్లెగుట్టను కాపాడాల్సిన అవసరం ఉన్నది మరియు రంగురాళ్ల పేరు మీద పళ్ళ గుట్టను గుల్ల చేయటానికి ప్రయత్నించి ప్రయత్నాన్ని విరమించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేసిన ప్రజా సంఘాల న్యాయబద్ధ పోరాటంతోటైనా ఈ గుట్టను కాపాడుకునే విధంగా పర్యావరణ రక్షించే విధంగా ప్రజలు ప్రజాస్వామిక వాదులు పర్యావరణాన్ని కాపాడాలనుకున్నటువంటి పర్యావరణవేత్తలతో సహా కలిసి ఈ పల్లగొట్టను రక్షించుకునే విధంగా భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని అవసరమైన అయితే ప్రజా ఉద్యమం ఏర్పాటు చేస్తాం అన్నారు అనంతరం భూ సంరక్షణ సంఘం కో కన్వీనర్ మార్వాడి సుదర్శన్ మాట్లాడుతూ పల్లగుట్ట పైన గతంలో కూడా మైనింగ్ అనుమతుల పేరిట తవ్వకాలు జరిపితే గ్రామాల ప్రజల,ప్రజా సంఘాల ఉద్యమాలతో ఆనాడు కాంట్రాక్టర్ ను ప్రజలు తరిమి కొట్టిన సంఘటన గుర్తు చేసుకోవాలని ప్రజల ఉద్యమిస్తే సాధించనిలేదని వారన్నారు ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర నాయకులు చాకలి రమేష్ సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గుంటి వేణు భూ సంరక్షణ సంఘం కో కన్వీనర్ మార్వాడి సుదర్శన్ ఏఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ సిఐటియు రాష్ట్ర నాయకులు గీసా భిక్షపతి గూడూరు మాజీ సర్పంచ్ బిక్షపతి పలు కుల సంఘాల నాయకులు గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు

# ఎంసీఆర్ హెచ్ఆర్డీలో సర్పంచుల శిక్షణ

- పాల్గొన్న చంద్రగిరి సర్పంచ్ ముత్త సంజన మహేష్
- గ్రామ సభలు, సమాచార హక్కుపై ప్రత్యేక అవగాహన




వేములవాడ / సెప్టెంబర్ 1 ప్రజాదివాస్

గ్రామాల సమగ్ర అభివృద్ధి, సుపరిపాలనే లక్ష్యంగా హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల వికాస సంస్థ (ఎంసీఆర్ హెచ్ఆర్డీ)లో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామ పంచాయతీ సర్పంచ్ ముత్త సంజన మహేష్ పాల్గొన్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు "గ్రామ సభ కోసం సమాచార హక్కు మరియు సామర్థ్య నిర్మాణం" అంశంపై ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సభల సమర్థవంతమైన నిర్వహణ, సమాచార హక్కు చట్టం వినియోగం, గ్రామీణాభివృద్ధి పథకాల అమలు, నిర్ణయాధికారంలో ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై నిపుణులు ప్రజాప్రతినిధులకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముత్త సంజన మహేష్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడే పలు సూచనలు, అభిప్రాయాలను అధికారులతో పంచుకున్నట్లు తెలిపారు. గ్రామస్థుల అవసరాలను గుర్తించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అమలు చేయడంలో ఈ శిక్షణా తరగతులు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల పనితీరును మరింత సమర్థవంతంగా మార్చి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# నిజాయితీ చాటుకున్న వేములవాడ ఆటో డ్రైవర్

- ఆటోలో మరచిపోయిన ఫోన్ భక్తుడికి అందజేత

వేములవాడ / సెప్టెంబర్ 01 ప్రజాదివాస్



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఓ ఆటో డ్రైవర్ తన నిజాయితీని చాటుకున్నాడు. దైవ దర్శనం కోసం వచ్చి తన ఆటోలో ప్రయాణించిన ఒక భక్తుడు మరచిపోయిన ఖరీదైన సెల్‌ఫోన్‌ను భద్రంగా అప్పగించి ఆదర్శంగా నిలిచాడు. వివరాల్లోకి వెళితే… వేములవాడ గుడి వద్ద శివ అనే ఆటో డ్రైవర్ ఆటోలో ఒక ప్యాసింజర్ ప్రయాణించి, పొరపాటున తన ఫోన్‌ను వాహనంలోనే మరచిపోయాడు. ఆటోను పరిశీలిస్తుండగా ఫోన్ కనిపించడంతో, డ్రైవర్ శివ వెంటనే దాన్ని ఆటో యూనియన్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్‌కు అప్పగించాడు. కాసేపటికి బాధితుడు తన ఫోన్ పోయిందంటూ వెతుక్కుంటూ రాగా, యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో ఆ ఫోన్‌ను ప్యాసింజర్‌కు సురక్షితంగా అందజేశారు. పోగొట్టుకున్న ఫోన్ తిరిగి దక్కడంతో ప్యాసింజర్ ఆనందం వ్యక్తం చేస్తూ ఆటో డ్రైవర్ శివ నిజాయితీని, అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. డ్రైవర్ శివ చూపిన నిజాయితీని స్థానిక ఆటో కార్మికులు, భక్తులు కొనియాడారు.

# సిరిసిల్లలో పేకాట స్థావరాలపై జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసుల మెరుపు దాడి.

- పేకాట ఆడుతున్న ఐదుగురు పట్టివేత.
- 9,400/- రూ.,05 మొబైల్ ఫోన్లు,ఒక ఆటో,52 పేక ముక్కలు స్వాధీనం.
- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.
- టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్.

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 01 ప్రజాదివాస్



సిరిసిల్ల పట్టణ పరిధిలోని బైపాస్ ప్రాంతంలో రామప్ప దేవాలయంకి వెళ్లే దారిలో అక్రమంగా డబ్బులు పందెంగా పెట్టుకొని పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం రోజు సాయంత్రం టాస్క్‌ఫోర్స్ ఎస్.ఐ వెంకట్రాజం ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పేకాట స్థావరంపై ఆకస్మిక దాడి నిర్వహించగా పేకాట ఆడుతున్న 05 మందిని అదుపులోనికి తీసుకొని వారి వద్ద 9,400/- రూపాయలు, 05 మొబైల్ ఫోన్లు, ఒక ఆటో,52 పేక ముక్కలు స్వాధీనం చేసుకొని తదుపరి చర్యల నిమిత్తం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో అప్పజెప్పడం జరిగిందని మరోముగ్గురు పరారీలో ఉన్నారని టాస్క్‌ఫోర్స్ సి.ఐ నటేష్ తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా పేకాట, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, వాటికి స్థావరాలు ఏర్పాటు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని టాస్క్‌ఫోర్స్ సి.ఐ ఈసందర్భంగా హెచ్చరించారు. ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం పోలీస్ వారికి అందించి పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు.

నిందుతుల వివరాలు:

1. జాగిరి మధు , వెంకటాపూరం గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం.
2. చల్ల రాజు , చీర్లవంచ(=ఒ=) గ్రామం, వేములవాడ.
3. కమ్మం కుమార్, పర్వేదా గ్రామం, కోహెడ మండలం, సిద్దిపేట జిల్లా.
4. రాగుల చందు. వెంకటాపూరం గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం.
5. చెలిమెల్ల రమేష్ , ఆగ్రహారం గ్రామం. , వేములవాడ

ఈ టాస్క్ లో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తిరుపతి, రాజేష్, ఉమాపతి, శంకర్, శివరాజ్ పాల్గొన్నారు.

# సూతారి కార్మిక సంఘం అధ్యక్షుడిగా ముక్కెర రమేష్, ప్రధాన కార్యదర్శులుగా బొల్లం దేవరాజు, పోసాని శంకర్

- కార్మిక సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలి: పొలాస నరేందర్
- వేములవాడ పట్టణ సూతారి కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

వేములవాడ / సెప్టెంబర్ 01 ప్రజాదివాస్

వేములవాడ పట్టణ సూతారి కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా ముక్కెర రమేష్, ప్రధాన కార్యదర్శులుగా బొల్లం దేవరాజు, పోసాని శంకర్‌తో పాటు గౌరవ అధ్యక్షుడిగా రామతీర్థపు రవి, ఉపాధ్యక్షులుగా పిట్టల దేవయ్య, చిలుక అంజయ్య, సామినేని శ్రీహరి, తోట రమేష్, గుండం రవి, చింతల్తానం దేవయ్య, పిట్టల రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే కార్యదర్శిగా జయరాపు గంగయ్య, ప్రచార కార్యదర్శిగా ముక్కెర తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా ఎల్ది నర్సయ్య, శాత్రాజ్ పల్లి దేవయ్య, కట్కూరి నర్సయ్య, బండారి దేవయ్య తదితరులు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీని ముఖ్య అతిథులుగా హాజరైన బీసీ నేత, మాజీ సర్పంచ్ పొలాస నరేందర్, నామాల లక్ష్మీరాజం, నామాల పోచెట్టి, తంగెల శ్రీనివాస్‌లు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ… రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద భవన నిర్మాణ సూతారీ కార్మికుల సమస్యల పరిష్కారానికి అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలని కోరారు. నూతన



కార్యవర్గం పట్టుదలతో, అంకితభావంతో పనిచేస్తూ కార్మికుల ఐక్యతకు, సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.కాగా తనను రెండోసారి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సూతారీ కార్మికులకు ముక్కెర రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు.

# సిరిసిల్ల నియోజకవర్గ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మెంబర్ గా రమేష్ నాయక్



వీర్లపల్లి సెప్టెంబర్ 1 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా విజిలెన్స్డ మానిటరింగ్ కమిటీ మెంబర్ గాభూక్యా రమేష్ నాయక్, (ఉప సర్పంచ్) ను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మిషనర్ చైర్మన్ భక్తి వెంకటయ్య మంగళవారం రోజున ప్రకటించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గ రీమా అగర్వాల్, జిల్లా ఎస్పీ మహేష్ గీతే లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ ల కోసం నిరంతరం పనిచేస్తానని, వారికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

ప్రజా దివాన్ తెలుగు దినపత్రిక



# ఎన్నికల్లో ఇచ్చిన హామీ వికలాంగుల పెన్షన్ పెంచాలని డిమాండ్




ముస్తాబాద్/ సెప్టెంబర్ 1 ప్రజా దివాస్

సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వికలాంగుల కన్వీనర్ సడిమెల శోభ రాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీ పెన్షన్ పెంపు వెంటనే అమలు చేయాలని అలాగే ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యం ఇందిరమ్మ ఇండ్లలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బ్యాక్ లాగ్ ఉద్యోగాలు భర్తీ వెంటనే చేపట్టాలని స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్ వికలాంగులకు కల్పించాలని సెప్టెంబర్ 5 న జరగబోయే చలో ఖమ్మం కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు కార్యక్రమంలో జిల్లా వికలాంగుల కన్వీనర్ శోభారాణి. పంగ శిరీష. ఆవునూరి ప్రభాకర్. లావుడియా వాలియా ఆవునూరి లచ్చయ్య. సునీత. జ్యోత్స్న. రేణుక తదితరులు పాల్గొన్నారు

# ముస్తాబాద్ మండల స్థాయి కేజీఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభం



ముస్తాబాద్ / సెప్టెంబర్ 1 ప్రజా దివాస్

ముస్తాబాద్: ముస్తాబాద్ మండల స్థాయి కేజీఎఫ్ క్రీడా పోటీలు నామాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా ప్రారంభ మయ్యాయి. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా క్రీడా పోటీల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి నామాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అనిల్, గ్రామ ఉపసర్పంచ్, బహుమతుల దాత ఎల్ల బాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, మండల విద్యాధికారి అంబటి రవీందర్, వివిధ రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు, మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల ఎస్జీఎఫ్ కన్వీనర్ బి అనిల్ గౌడ్ మరియు ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు ( పి ఈ టి లు) తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతల వివరాలు:అండర్-17 వాలీబాల్ ప్రథమ స్థానం జెడ్పిహెచ్ఎస్ ఆవునూర్ ద్వితీయ స్థానం జెడ్ పి హెచ్ ఎస్ నామాపూర్ అండర్-14 వాలీబాల్ ప్రథమ స్థానం జెడ్ పి హెచ్ ఎస్ ఆవునూరు ద్వితీయ స్థానం జెడ్ పి హెచ్ ఎస్ నామాపూర్ అండర్-17 ఖో-ఖో ప్రథమ స్థానం జెడ్ పి హెచ్ ఎ ఎస్ ముస్తాబాద్ ద్వితీయ స్థానం జెడ్పిహెచ్ఎస్ నామాపూర్ అండర్-14 ఖో-ఖో ప్రథమ స్థానం జెడ్ పి హెచ్ ఎస్ నామాపూర్ ద్వితీయ స్థానం జెడ్పిహెచ్ఎస్ ముస్తాబాద్ అండర్-17 కబడ్డీ ప్రథమ స్థానం జెడ్పిహెచ్ఎస్ ముస్తాబాద్ ద్వితీయ స్థానం జెడ్పిహెచ్ఎస్ బంధనకల్ అండర్-14 కబడ్డీ ప్రథమ స్థానం జెడ్ పి హెచ్ ఎస్ నామాపూర్ ద్వితీయ స్థానం జెడ్పిహెచ్ఎస్ బంధనకల్ క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి, పోటీతత్వం పెంపొందించడంలో ఎంతో కీలకమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నిర్వాహకులు మరియు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. విజేతలైన విద్యార్థులు తదుపరి స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని ఎస్ జి ఎఫ్ కన్వీనర్ అనిల్ గౌడ్ ఆకాంక్షించారు

# బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి హేయమైన చర్య : జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

**- సిరిసిల్లలో బీజేపీ నిరసన జ్వాలలు.. అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలతో ఆందోళన**

**- కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలకు భయపడేది లేదు: రాజన్న సిరిసిల్ల బీజేపీ హెచ్చరిక**

**- ప్రజాస్వామ్యంపై దాడిని సహించం.. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**



రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 01 ప్రజాదివాస్

హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బీజేపీ శ్రేణులు మంగళవారం తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, యూత్ కాంగ్రెస్ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ... ప్రతిపక్ష పార్టీ రాష్ట్ర కార్యాలయంపై దౌర్జన్యానికి దిగడం ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా అవమానించడమేనని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధమైన భిన్నాభిప్రాయాలకు, నిరసనలకు స్థానం ఉంటుంది తప్ప భౌతిక దాడులు, రౌడీయిజానికి తావులేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇలాంటి అరాచక ఘటనలకు పాల్పడుతోందని విమర్శించారు. ఇటువంటి బెదిరింపులకు బీజేపీ కార్యకర్తలు ఎవరూ భయపడేది లేదని, దాడికి పాల్పడిన వారిపై పోలీసులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా పదాధికారులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండో రోజుకు చేరిన కాటన్ చీరల కార్మికుల సమ్మె.. 27 మందితో నిరసన కమిటీ ఎన్నిక

**- కూలి పెంచకపోతే సమ్మె ఉధృతం చేస్తాం: సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ**

**- చీరకు కార్మికులకు 100, ఆసాములకు 150 కూలి పెంచాలి: పవర్లూమ్ వర్కర్స్ యూనియన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 01 ప్రజాదివాస్

సిరిసిల్ల పట్టణంలో కాటన్ చీరలు తయారుచేసే కార్మికులు, ఆసాములు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. సమ్మె కార్యాచరణలో భాగంగా నెహ్రూ నగర్‌లోని అంబా భవాని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆందోళనను మరింత ఉధృతం చేయడానికి ఏరియాల వారీగా 27 మందితో కూడిన నాయకత్వ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ - పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ మాట్లాడుతూ, కాటన్ చీరల తయారీ యజమానులతో చేసుకున్న కూలీ ఒప్పంద గడువు ముగిసి రెండేళ్లు దాటినా వేతనాలు పెంచకపోవడం దారుణమన్నారు. శ్రమకు తగిన వేతనం లేక కార్మికులు, ఆసాములు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యజమానులు వెంటనే స్పందించి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఒక చీరకు కార్మికులకు ?100, ఆసాములకు 150 చొప్పున కూలి పెంచి ఇవ్వాలని, లేనిపక్షంలో ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి అన్నల్దాస్ గణేష్‌తో పాటు కొత్తగా ఎన్నికైన 27 మంది కమిటీ సభ్యులు నల్ల మార్కండేయులు, పాసికంటి పర్శరాములు, వెల్దండి మోహన్, గుండేటి కనకయ్య, వేముల చిరంజీవి, బొద్దుల లక్ష్మణ్, ఓడ్నాల వీరేశం, సామల నారాయణ, పోగుల శ్రీనివాస్, ఇతర సభ్యులు మరియు కాటన్ చీరల కార్మికులు, ఆసాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీపై అక్రమ ఎఫ్ఐఆర్ రద్దు చేయాలి: జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్

**- ఖర్గే సభ వేదికను 'శుద్ధి' చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి: సిరిసిల్లలో కాంగ్రెస్ నిరసన**

**- బిజెపి, ఆర్ఎస్ఎస్ అహంకారానికి నిరసనగా కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన**

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 01 ప్రజాదివాస్

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయం వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై బిజెపి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ... ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో కొద్దిరోజుల క్రితం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రసంగించిన సభా వేదికను బిజెపి, ఆర్ఎస్ఎస్ నాయకులు గంగాజలంతో శుద్ధి చేయడం అస్పృశ్యతను ప్రోత్సహించడమేనని మండిపడ్డారు. దళిత నేత అయిన ఖర్గేను అవమానించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, వెంటనే వారిని అరెస్టు చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అయితే నేరస్థులపై చర్యలు తీసుకోకుండా, వారికే సహకరిస్తూ న్యాయం కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీపైనే బిజెపి ప్రభుత్వం అక్రమంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బిజెపి ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, వివిధ మండలాల అధ్యక్షులు సుదుది రాజేందర్, గజ్జల రాజు, మునిగల రాజు, నిమ్మల తిరుపతి గౌడ్, భూక్య సంతోష్, పరశు రాం గౌడ్, మానుక సత్యం, సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, మున్సిపల్ కౌన్సిలర్లు బొద్దుల శ్రీనివాస్, గంగరాజు, వెంగళ లీలా లక్ష్మీనరసయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాట నరసయ్య, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాగుల జగన్ గిరిధర్ రెడ్డి, సర్పంచులు, వార్డు అధ్యక్షులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మహిళా సంఘాల సభ్యులకు ఉచిత వైద్య రక్త పరీక్షలు...

వీర్నపల్లి సెప్టెంబర్ 2 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో డాక్టర్ సరయు అంజుమ్ మహిళ సంఘాల సభ్యులకు మహిళలకు ఉచిత వైద్య రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న, ఉప సర్పంచ్ జక్కుల నరేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తధాంతరం మండలం కేంద్రం రైతు వేదికలో స్మార్ట్ రేషన్ కార్డు లు ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ రాములు నాయక్,అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్, మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, సర్పంచులు రాకేష్,సుధాకర్, గంగిరెడ్డి ఉపాధ్యక్షులు, ఏ ఎం సి డైరెక్టర్ లుమహిళ సంఘాల అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ఆత్మకూరులో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**– ఆత్మకూరు మండల అధ్యక్షులు రేవూరి జలంధర్ రెడ్డి**



సెప్టెంబర్ 01 ప్రజాదివాస్

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆత్మకూరులో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పరకాల నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పనిచేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తున్నారని నాయకులు పేర్కొన్నారు.విద్య, వైద్యం, రహదారులు,తాగునీరు వంటి ప్రజా అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తున్నారని అన్నారు.రేవూరి ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో పరకాల నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందనే నమ్మకాన్ని కాంగ్రెస్ శ్రేణులు వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ స్పందనపై మండిపడ్డ బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు తంబళ్ల రవి

**– బాధిత కుటుంబానికి 1కోటి రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలి**



సెప్టెంబర్ 01 ప్రజాదివాస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు ?తంబళ్ల రవి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఈ పరిహారంపై బీజేపీ పార్టీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది,?ప్రాణానికి వెలకడతారా?:ఒక ఆదివాసీ బిడ్డ దారుణంగా హత్యకు గురైతే ప్రభుత్వం పరిహారం పేరుతో చేతులు దులుపుకోవాలని చూస్తోందని బీజేపీ నాయకులు విమర్శించారు,కంటితుడుపు చర్యలే..?కేవలం కొన్ని లక్షల పరిహారం,ఒక ఉద్యోగం ప్రకటిస్తే జరిగిన అన్యాయం తుడిచిపెట్టుకుపోదని,మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని మండిపడ్డారు,?ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష పడాలి,నిందితులను కాపాడే ప్రయత్నం చేయకుండా వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి,దోషులకు ఉరిశిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,?బాధిత కుటుంబం పూర్తిగా శిరీష సంపాదనపైనే ఆధారపడి ఉనందున,కుటుంబానికి కనీసం రూ.1కోటి రూపాయలు నష్టపరిహారంతో పాటు పక్కా గృహాన్ని కేటాయించాలని స్పష్టం చేశారు,

# నీరుకుళ్ళ కె తెలంగాణ పబ్లిక్ స్కూల్ కేటాయించాలి

సెప్టెంబర్ 01 ప్రజాదివాస్



పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తన జన్మదిన సందర్భంగా మనుస్సు మార్చుకొని తన చదివిన ఊరు నీరుకుళ్ళ కె స్కూల్ శాంక్షన్ చేయాలి అని బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు ఆర్షం మధుకర్ మాట్లాడడం జరిగినది.లేకుంటే స్కూల్ కోసం ఎందాకేనా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నాం అన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా లో నే నీరుకుళ్ళ గ్రామానికి చాల చరిత్ర ఉంది ఈ గ్రామంలో చదివిన పూర్వ విద్యార్థులు ఉన్నత స్థానం లో ఉన్నారు స్కూల్ కోసం వారు అన్ని రకాలుగా సహాయం చేయడానికి ముందు వస్తున్నారు కవున మీరు దయతలచి గ్రామానికి ప్రాధాన్యత కల్పించాలి అన్నారు.

# సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి: టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణప్రసాద్ గౌడ్

**– కోనరావుపేటలో ఉపాధ్యాయుల నల్ల బ్యాడ్జీల నిరసన.. సెప్టెంబరు 1 'పెన్షన్ విద్రోహ దినం'గా గుర్తింపు**

**– పాఠశాలల స్థాయిలో ఉద్యోగుల ఆందోళన: ఓపీఎస్, పీఆర్సీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్**





రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 01 ప్రజాదివాస్

సెప్టెంబరు 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ టీజీఈ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని జెడ్పీహెచ్ఎస్, ఎంపీహెచ్ఎస్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. టీఆర్టీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలు సెప్టెంబర్ 1ని విద్రోహ దినంగా పాటిస్తూ పాఠశాల, మండల, జిల్లా స్థాయిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపడం జరుగుతోందన్నారు. ప్రభుత్వ యంత్రాంగంలో 30 నుంచి 35 సంవత్సరాల పాటు సుదీర్ఘ సేవలు అందించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పదవీ విరమణ తర్వాత పెన్షన్ భద్రత లేకపోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉద్యోగులకు జరుగుతున్న ఆర్థిక నష్టాన్ని గ్రహించి, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్)తో పాటు పీఆర్సీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టీఆర్టీఎఫ్ మండల అధ్యక్షుడు గాజెంగి విష్ణు, ప్రధానోపాధ్యాయులు ఆడెపు రాజేశం, మదన్ లాల్, ఉపాధ్యాయులు మహమ్మద్ రహీం, కోనేటి అంజయ్య, మేకల స్వరూప, దుబాపి మాధవి, ఆకుల కవిత, ఉత్తం విజయ్ కుమార్, సంజీవ్, రాము, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోనరావుపేటలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కుపాదం.. రెండు ట్రాక్టర్లు సీజ్

**– నిమ్మపల్లి మూలవాగు వద్ద ఇసుక అక్రమ రవాణా: ఇద్దరిపై కేసు నమోదు**

**–అనుమతులు లేకుండా ఇసుక తోడితే కఠిన చర్యలు: కోనరావుపేట ఎస్సై బి. రామ్మోహన్ హెచ్చరిక**



కొనరావుపేట మండలం / సెప్టెంబర్ 01 ప్రజాదివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. మండల పరిధిలోని నిమ్మపల్లి గ్రామానికి చెందిన మూలవాగు ప్రాంతం వద్ద ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో కోనరావుపేట ఎస్సై బి. రామ్మోహన్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ తనిఖీల్లో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న నిమ్మపల్లి గ్రామానికి చెందిన కదారి శ్రీనివాస్, పెంట కరుణాకర్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి అక్రమ ఇసుకతో ఉన్న రెండు జాన్ డియర్ (జీశీష్ట్రఅ ఐవవతీవ) ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, స్టేషన్‌కు తరలించి సీజ్ చేశారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై బి. రామ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ప్రభుత్వ అనుమతులు లేకుండా మూలవాగు నుంచి లేదా ఇతర ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుకను తోడినా, రవాణా చేసినా సహించేది లేదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మైనారిటీ బాలికల గురుకులంలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**– 5, 6, 7వ తరగతుల్లో పలు కేటగిరీల్లో సీట్లు ఖాళీ.. సెప్టెంబర్ 5 వరకు అవకాశం**

తంగళ్లపల్లి / సెప్టెంబర్ 01 ప్రజా దివస్

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి లోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో 202627 విద్యా సంవత్సరానికి 5, 6, 7వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఉరూస ఫాతిమా తెలిపారు.పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల వివరాలను ప్రిన్సిపల్ వెల్లడించారు. 5వ తరగతిలో ఎస్సీ కేటగిరీలో 3, బీసీ కేటగిరీలో 1, క్రిస్టియన్ మైనారిటీ కేటగిరీలో 2 సీట్లు ఖాళీగా ఉన్నాయి. అదేవిధంగా 6వ తరగతిలో బీసీ కేటగిరీలో 1, క్రిస్టియన్ మైనారిటీ కేటగిరీలో 3 సీట్లు, 7వ తరగతిలో క్రిస్టియన్ మైనారిటీ కేటగిరీలో 4 సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు.

**సెప్టెంబర్ 5 వరకు దరఖాస్తులు**

ఖాళీ సీట్లకు అర్హత కలిగిన విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు సెప్టెంబర్ 5వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు. గడువు ముగిసిన అనంతరం దరఖాస్తులను స్వీకరించే అవకాశం ఉండకపోవచ్చని తెలిపారు.సీట్ల భర్తీకి సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, అవసరమైన పత్రాలు, ఎంపిక ప్రక్రియ తదితర పూర్తి వివరాల కోసం తంగళ్లపల్లి లోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలను నేరుగా సంప్రదించాలని ప్రిన్సిపల్ ఉరూస ఫాతిమా కోరారు. అర్హత ఉన్న విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# వృద్ధురాలిపై దాడి.. మూడు తులాల బంగారం అపహరణ



వేములవాడ / సెప్టెంబర్ 01 ప్రజాదివాస్

వేములవాడ అర్బన్ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ చింతల్‌ఠాణా గ్రామంలో తెల్లవారుజామున మంగళవారం దొంగతనం జరిగింది. గ్రామానికి చెందిన రోమాల మల్లవ్వ (వృద్ధురాలు) ఇంట్లోకి గుర్తుతెలియని దుండగులు చొరబడి ఆమెపై దాడి చేసి, మెడలోని మూడు తులాల బంగారు పుస్తెలతాడును లాక్కెళ్లారు. బాధితురాలు కేకలు వేయడంతో దుండగులు పరారయ్యారు. దాడిలో మల్లవ్వ మెడకు తీవ్ర గాయాలై, పళ్లు విరగడంతో స్థానికులు ఆమెను వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.

# వేములవాడ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

వేములవాడ / సెప్టెంబర్ 01 ప్రజాదివాస్



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యుడు రాంబాబు నాయక్ మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు భీమేశ్వర వసతి గృహం వద్దకు చేరుకున్న చైర్మన్‌కు పోలీసు సిబ్బంది గార్డ్ ఆఫ్ ఆనర్ సమర్పించారు. ఆలయానికి చేరుకున్న కమిషన్ చైర్మన్, సభ్యులకు ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ డీఈవో ప్రతాప నవీన్ కుమార్ వారికి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ వీర ప్రసాద్, పీఆర్వో పెరుక శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకులు రాజేందర్, నరేందర్, ఆలయ ఉద్యోగులు, అర్చకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1 - "పెన్షన్ విద్రోహ దినం" సందర్భంగా నిరసన ప్రదర్శనలు

- సీపీస్ రద్దు చేసి ఓ పి ఎస్ పునరుద్ధరించాలి
- ఉద్యోగుల పెన్షన్ భద్రతకు ప్రభుత్వం హామీ ఇవ్వాలి
- చైర్మన్ అమరనేని రామారావు కన్వీనర్ సంగం వెంకట పుల్లయ్య..
- టీజీఈ జేఏసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




ప్రజాదివాస్

సెప్టెంబర్ 1 "పెన్షన్ విద్రోహ దినం" సందర్భంగా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం టీజీజేఏసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఐ డి ఓ సి వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని "సీపీస్ రద్దు చేయాలి -- ఓ పి ఎస్ పునరుద్ధరించాలి", "ఉద్యోగుల భవిష్యత్తుకు పెన్షన్ భద్రత కల్పించాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టీజీజేఏసీ జిల్లా చైర్మన్ అమరనేని రామారావు, కన్వీనర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, పెన్షన్ అనేది ఉద్యోగికి ఇచ్చే వరం కాదని, ప్రభుత్వ సేవలో జీవితాంతం పనిచేసిన ఉద్యోగికి పదవీ విరమణ అనంతరం గౌరవప్రదమైన జీవితం కోసం అవసరమైన సామాజిక భద్రత, హక్కు అని పేర్కొన్నారు. సీపీస్ విధానంలో పెన్షన్ ప్రయోజనాలు పెట్టుబడుల రాబడిపై ఆధారపడటంతో ఉద్యోగుల భవిష్యత్తులో అనిశ్చితి ఏర్పడుతోందని, అందువల్ల సీపీస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలోని ఐ డి ఓ సి తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు మరియు వివిధ కార్యాలయాల్లో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. అలాగే సెప్టెంబర్ 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. టీజీజేఏసీ రాష్ట్ర కార్యదర్శి రాజు, జిల్లా జేఏసీ నాయకులు ఎం. వెంకటేశ్వరరావు, వెస్లీ, లాల్ మహమ్మద్, తుక్కాని శ్రీనివాసరెడ్డి, హరిలాల్, లక్ష్మణ్ నాయక్, వనమా శ్రీనివాస రావు, డి వి. దినేష్ మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో సీపీస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను అమలు చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ హామీ అమలులో పురోగతి లేకపోవడం ఉద్యోగుల్లో అసంతృప్తికి కారణమవుతోందన్నారు. అదేవిధంగాపి ఆర్ సి అమలు, పెండింగ్ డి ఏ ల విడుదల, ఉద్యోగులకు మెరుగైన ఆరోగ్య పథకం అమలు వంటి ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల సమస్యలను ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హామీల అమలులో జాప్యం, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య పరిస్థితుల నేపథ్యంలో టీజీజేఏసీ రాష్ట్ర నాయకత్వం దశలవారీ ఉద్యమ కార్యాచరణ చేపట్టిందని నాయకులు తెలిపారు. ఉద్యోగులు, అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు ఐక్యంగా ఉద్యమంలో పాల్గొని తమ న్యాయమైన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కృష్ణయ్య, దస్రు, రాణి, రమేష్, కామేశ్వరరావు, వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి, శ్రీనివాసరావు తదితరులతో పాటు ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. - టీజీజేఏసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

14

# వాసవీ వృద్ధాప్య పెన్షన్స్ పంపిణీ

- పేద ఆర్యవైశ్యుల్లోని 10 కుటుంబాలకు ఉచిత పెన్షన్ పంపిణీ జరిగింది



ప్రజాదివాస్

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వాహకులు పారేపల్లి సాయిబాబు నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది ఒక్కో కుటుంబానికి 750:00 చొప్పున 10 నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు రూ 7,500-00 పంపిణీ జరిగింది వితరణచేసినవారు నందిగామ సమీపం రాఘవాపురం గ్రామ వాస్తవ్యులు నందిగామ నివాసితులు రైతుపేట కిరాణా వ్యాపారస్తులు ఆధ్యాత్మిక సామాజిక సేవా కుటుంబం ఐన శ్రీ గోపు నాగ చంద్రరావు (బాబు) ధర్మపత్ని స్వర్గీయ శ్రీమతి గోపు అంజనీ కుమారి ని స్మరించుకుంటూ వారి కుమారుడు కోడలు శ్రీ గోపు శ్రీరాం కుమార్ ధర్మపత్ని అరుణ కుమారి మరియు మనుమడు మనుమరాలు సౌజన్యంతో పంపిణీ జరిగిందిఈ సందర్భంగా వారి కుమారుడు శ్రీరామ్ ను నిర్వాహకులు పారేపల్లి సాయిబాబు పెన్షన్ దారులతో కలిసి శాలువాతో సత్కరించారు

# సెక్షన్ 22-ఏ ఉచ్చులో సామాన్యుడి భూమి - సర్కారు నిర్లక్ష్యానికి పరాకాష్ట

"ఆబాద్" పార్టీ అధ్యక్షుడు హస్సన్

ప్రజాదివాస్

తెలంగాణలో భూపరిపాలన రోజురోజుకూ మరింత జటిలంగా మారి సామాన్యుడి పాలిట శాపంగా మారుతోంది. ప్రభుత్వ, దేవాదాయ, వక్ఫ్ ఆస్తులను కాపాడటానికి ఉద్దేశించిన రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని 'సెక్షన్ 22-ఏ' (నిషిద్ధ భూముల జాబితా) ఇప్పుడు లక్షలాది మంది రైతులు, మధ్యతరగతి ప్రజల గొంతుపై కత్తిలా వేలాడుతోంది. దశాబ్దాల క్రితం కష్టపడి కొనుక్కున్న సొంత పట్టా భూములు, సక్రమంగా అనుమతులు పొందిన ఇళ్ల స్థలాలు సైతం రాత్రికి రాత్రే నిషేధిత జాబితాలోకి వెళ్లిపోవడం రాష్ట్ర ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనం. చట్టం లక్ష్యం వేరు... క్షేత్రస్థాయి వాస్తవం వేరురిజిస్ట్రేషన్ చట్టం-1908 ప్రకారం సెక్షన్ 22-ఏను ఐదు ప్రధాన విభాగాల్లో అమలు చేస్తారు. అవి ప్రభుత్వ భూములు, పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు, దేవాదాయ, వక్ఫ్ బోర్డుల పరిధిలోని ఆస్తులు, భూగరిష్ట పరిమితి చట్టం పరిధిలోని భూములు, కోర్టు వివాదాల్లో ఉన్నవి లేదా ప్రభుత్వం ప్రత్యేకంగా గెజిట్ నోటిఫికేషన్ ద్వారా నిషేధించినవి. ప్రజాధనాన్ని, ప్రభుత్వ ఆస్తులను కబ్జాల నుంచి కాపాడటం ఏ ప్రభుత్వానికైనా ప్రాథమిక విధి. కానీ తెలంగాణలో అమలవుతున్న తీరు మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉంది. సరైన క్షేత్రస్థాయి విచారణ, రీ-సర్వే లేకుండా డిజిటల్ వ్యవస్థల్లో యాంత్రికంగా భూములను 22-ఏ జాబితాలోకి ఎక్కించడంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఎకరాల ప్రైవేట్ పట్టా భూములు లాక్ అయిపోయాయి.

## సామాన్యుడి ఆస్తికి బంధనం ఆర్థిక సంక్షోభం

ప్రస్తుతం రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి తదితర జిల్లాల్లో పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. 30-40 ఏళ్ల క్రితం ఏర్పడిన నివాస కాలనీలు, లేఅవుట్‌లలోని ఇళ్లను కూడా 22-ఏ జాబితాలో చేర్చడం వల్ల ప్రజలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

## ధరణి నుంచి భూభారతి వరకు మారిన పేర్లు - మారని కష్టాలు

గత ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ధరణి పోర్టల్ లోపాలను సరిదిద్దుతామని, పారదర్శకమైన 'భూభారతి' తీసుకొస్తామని హామీ ఇచ్చిన ప్రస్తుత ప్రభుత్వం సైతం ఆచరణలో మాత్రం గందరగోళాన్ని కొనసాగిస్తోంది. రికార్డులను సమగ్రంగా సరిదిద్దకుండా మళ్లీ కొత్త 22-ఏ జాబితాలు రూపొందించడం సమస్యను మరింత జటిలం చేసింది. అధికారుల తప్పిదాల వల్ల భూమి నిషిద్ధ జాబితాలోకి వెళితే, దాన్ని తొలగించుకోవడానికి బాధిత ప్రజలు తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టరేట్ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వస్తోంది. గ్రీవెన్స్ దరఖాస్తులు సమర్పించినా నెలల తరబడి ఫైళ్లు కదలని పరిస్తితి . మరోవైపు కొందరు ఉన్నతాధికారులు, పలుకుబడి ఉన్న రియల్ ఎస్టేట్ శక్తులు లాలూచీపడి ఖరీదైన వివాదాస్పద భూములను నిషేధ జాబితా నుంచి సులువుగా తప్పించుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## ప్రభుత్వం తక్షణమే చేయాల్సిన కార్యాచరణ

భూమి అనేది సామాన్యుడి జీవనాధారం, భద్రత. ఆస్తి హక్కును కాలరాయడం ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు తగదు. ప్రభుత్వం ఇప్పటికైనా కంటితుడుపు చర్యలు మాని తక్షణ పరిష్కారాలు చూపాలి, శ్వేతపత్రం విడుదల



చేయాలి, రాష్ట్రంలో అసలు ఏయే జిల్లాల్లో ఎన్ని లక్షల ఎకరాలను 22-ఏ కింద చేర్చారో పూర్తి వివరాలతో కూడిన శ్వేతపత్రాన్ని ప్రభుత్వం ప్రజల ముందుంచాలి. ప్రైవేట్ పట్టాదారులకు సత్వర విముక్తిని కల్పించేలా స్పష్టమైన డాక్యుమెంట్లు, దశాబ్దాల రెవెన్యూ రికార్డులు ఉన్న ప్రైవేట్ భూములను ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వెంటనే 22-ఏ జాబితా నుంచి తొలగించాలని, ఎలాంటి విచారణ లేకుండా సామాన్యుల స్థలాలను నిషిద్ధ జాబితాలోకి చేర్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న 15 నుంచి 30 రోజుల్లోగా నిష్పాక్షిక విచారణ పూర్తి చేసి పరిష్కారం చూపే గడువును చట్టబద్ధం చేయాలని, రికార్డుల డిజిటలైజేషన్ పేరుతో కంప్యూటర్లలో కూర్చుని కాకుండా, అధికారిక క్షేత్ర సర్వే పూర్తిస్థాయిలో ఫిజికల్ సర్వే ఆధారంగానే నిషేధిత జాబితాను ఖరారు చేసి సామాన్యుల భూములకు సంబంధించి వారిని కార్యాలయాల చుట్టూ తిప్పే ఈ నిర్లక్ష్య వైఖరిని ప్రభుత్వం తక్షణమే మార్చుకోవాలని ప్రజా ప్రభుత్వం అని చెప్పే మీరు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజాగ్రహం ఉద్యమ రూపం దాల్చక ముందే 22-ఏ కు పరిష్కారం చూపాలని "ఆబాద్" పార్టీ అధ్యక్షుడు హస్సన్ డిమాండ్ చేశారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి బి ఆర్ ఎస్ ఆర్మూర్ పట్టణ కమిటీ

- ఆర్మూర్ ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్





ప్రజాదివాస్

ఆర్మూర్ పట్టణం లో ని పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని కోరుతూ బి ఆర్ ఎస్ ఆర్మూర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్మూర్ ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పూజ నరేంధర్ మాట్లాడుతూ, ఈ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తున్నాయని, ఆడపిల్లల వివాహ సమయంలో ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రభుత్వం కొనసాగించకపోతే బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే ధర్నాలు నిర్వహించడం తో పాటు, కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. పేద కుటుంబాల ఆడపిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకొని ఈ పథకాలను కొనసాగించాలని బి ఆర్ ఎస్ ఆర్మూర్ పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు సుంకరి రవి, దొండి శ్యామ్, మీర శ్రావణ్, మాజీ జడ్పీటీసి సంతోష్ కౌన్సిలార్లు పృథ్వీ, నాదీమ్, నయీమ్, అజెమ్ నాయకులు కపెల్లి గణేష్ తాహిసిన్, సత్తార్, లతీఫ్, హర్షద్, రైహ్మత్, సైఫ్, హంజాద్ బి ఆర్ ఎస్ ఆర్మూర్ పట్టణ కమిటీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెనుబల్లి మండలం చింతగూడెం గ్రామంలో సమగ్ర ఓటర్ల పరిశీలన



ప్రజాదివాస్

పెనుబల్లి మండలం చింతగూడెం గ్రామంలో ఓటర్ల వివరాల సమగ్ర పరిశీలన సవరణ ప్రక్రియలో భాగంగా సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ మంగళవారం క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించారు కేంద్రంలోని రికార్డులు ప్రజల నుంచి అందిన వివిధ పారాలను స్వయంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బిఎల్వోలు గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మంగళవారం నాడు తాడ్వాయి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం జరిగింది.

- ఈ సమావేశంలో మండల అధ్యక్షులు దండగుల మల్లయ్య మాట్లాడుతూ..
- కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై...




బిఆర్ఎస్ పార్టీ తలపెట్టే 7 రోజుల నిరసనపై సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగిందని.. బిఆర్ఎస్ పార్టీ తాడ్వాయి మండల అధ్యక్షుడు దండగల మల్లయ్య అన్నారు. ఈ యొక్క ఏడు రోజుల కార్యక్రమాలకు తాడ్వాయి మండలం నుండి అధిక సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో తాడ్వాయి సర్పంచ్ గంట ప్రవళిక - గున్న దిడ్డి మోహన్ రావు జాజ విజయ-చంద్రశీ కొమరం శైలజ ఉప సర్పంచ్ దుర్గం నవీన్ మాజీ మండల అధ్యక్షులు నూశెట్టి రమేష్ సీనియర్ నాయకులు పిన్నింటి యాదిరెడ్డి కొండూరి నరేష్ మాజీ ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి మాజీ సర్పంచ్ చిడం బాబురావు యాప మోహన్ రావు సీనియర్షి నాయకులు పత్తి గోపాల్ రెడ్డి సిద్ధ బోయిన వసంతరావు యూత్ నాయకులు కోట సురేష్ గంట మనోజ్ మనుగొండ నవీన్ ఠాకూర్ సురేందర్ ఎల్లబోయిన రాకేష్ గట్టు వంశీ తడక సాయి ఎల్ పి వెంకటేష్ గ్రామ కమిటీ అధ్యక్షులు యలం విక్రమ్ కొరనవెల్లి శేషగిరిరావు గజ్జల సమ్మయ్య గజ్జల మహేష్ రాజబాబు నాయకులు తాడ్వాయి మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బందెల తిరుపతి కార్యకర్తలు పాల్గొన్నారు .

# పోస్టల్ బ్యాంకింగ్ సేవలతో ప్రజలకు మరింత చేరువ..




ప్రజాదివాస్

కామారెడ్డి పట్టణ పోస్టాఫీస్ కార్యాలయంలో ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపీపీబీ) 9వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ అధికారులు, సిబ్బంది పాల్గొని ఐపీపీబీ అందిస్తున్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. పోస్టల్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చిన తర్వాత డిజిటల్ లావాదేవీలు, బ్యాంకింగ్ మరియు ఇతర ఆర్థిక సేవలు సామాన్య ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మరింత చేరువయ్యాయని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులు, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు బ్యాంకులకు లేదా దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్దకే పలు ఆర్థిక సేవలు పొందే అవకాశం ఏర్పడిందన్నారు. పోస్టాఫీసులు గతంలో కేవలం ఉత్తరాలు, పార్సిళ్ల సేవలకే పరిమితమై ఉండగా.. ప్రస్తుతం ప్రజలకు అవసరమైన అనేక రకాల ఆర్థిక సేవలను అందించే కేంద్రాలుగా రూపాంతరం చెందుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. డిజిటల్ బ్యాంకింగ్‌ను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడంలో ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజలు ఐపీపీబీ అందిస్తున్న బ్యాంకింగ్, డిజిటల్ లావాదేవీలు, ఇంటి వద్దకే అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ కవిత, అసిస్టెంట్ మేనేజర్ అభిమన్యు, హెడ్ పోస్టుమాస్టర్, పోలీస్ శాఖ ఎస్ఐ సుజిత్ కుమార్‌తో పాటు పోస్టల్

# ఆందోల్ నియోజకవర్గం లోని ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సార్ ) ప్రక్రియ పై బూత్ లెవెల్ ఏజెంట్లు (బి యల్ ఎ )తో రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష .

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండేలా బి యల్ ఎ లు పూర్తి సహకారం అందించాలి.

- సార్ నమోదు ప్రక్రియ లో బాగంగా నోటీసులు అందుకున్న ఓటరులు అవసరమైన ధ్రువపత్రాలను బూత్ లెవెల్ ఆఫీసర్స్ (బి యల్ వో ) లకు అందించటం లో బి యల్ ఎ లు సహకారం అందించాలి .
- ఆందోల్ నియోజకవర్గంలో 100 శాతం సార్ లో ఓటర్ల నమోదు లక్ష్యంగా బి యల్ ఎ లు కృషి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపు.
- ఆందోల్ నియోజకవర్గం లో సార్ విజయవంతం కావటానికి కష్టపడి పనిచేస్తున్న బి యల్ ఎ లకు మంత్రి ప్రశంసలు

ప్రజాదివాస్

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు ఆందోల్ నియోజకవర్గం లోని ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సార్ ) పై సంగారెడ్డి లోని తన నివాసంలో దీూా లతో జరిగిన అవగాహన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ నియోజకవర్గం లోని మునిపల్లి, రాయికోడ్, ఆందోల్, పుల్కల్ , చౌటకూర్, రేగోడ్, రాయికోడ్ , వట్పల్లి, అల్లదుర్గ్, మండలాల దీూా లు , వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ా×= ప్రక్రియ రెండవ దశ పై దీూా లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన ను మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు కల్పించారు. దీూా లకు ా×= విజయవంతం చేయడంపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. డిజిటైలైజ్ కానీ ఓటర్ల కు వచ్చిన నోటీసులు లకు అవసరమైన ధృవ పత్రాలను దీూా లకు అందించేందుకు ఓటర్ల కు దీూా లు పూర్తి సహకారాన్ని అందించాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ా×=) కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో దీూా లు ఎంతో కష్టపడి విజయవంతం చేస్తున్నారన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. కాంగ్రెస్ పార్టీ బూతు లెవెల్ ఏజెంట్స్ బూతుల వారిగా డిజిటలైజ్ కాని, నోటీసులు అందుకున్న ఓటర్లు వివరాలు వెంటనే సేకరించి ఓటర్ నమోదుకు అవసరమైన ధ్రువపత్రాలను దీూా లకు అందించటం లో ఓటర్ లకు పూర్తి సహకారం అందించాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండేలా దీూా లు సహకారం అందించాలన్నారు. అందుకు, దీూా లు కృషి చేయాలన్నారు. నోటీస్ వచ్చిన ఓటర్ల తో సమన్వయ చేసుకొని గడువులోగా అవసరమైన ధ్రువపత్రాలను బి యల్ వో లకు అందించి డిజిటలైజ్ కు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ా×= ప్రక్రియను ఆందోల్ నియోజకవర్గం లో



100 శాతం డిజిటలైజ్ చేయడం పై బూత్ లెవెల్ ఏజెంట్లు కృషి చేయాలన్నారు. ఓటర్ల ఎన్యూమరేషన్ ఫార్మ్ ను బూతు లెవెల్ అధికారుల (బి యల్ వో ) లకు సకాలంలో అందించాలన్నారు. సార్ ప్రక్రియ విజయవంతం చేసేందుకు క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్న బి యల్ ఎ లను మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డాక్టర్స్ సెల్ చైర్మన్ డా. రాజీవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, సంగమేశ్వర్, జోగిపేట మున్సిపాలిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మాజీ చైర్మన్ గూడెం మల్లయ్య సీనియర్ నాయకులు జగన్ మోహన్ రెడ్డి, సురేందర్ గౌడ్, ఎ యం సి చైర్మన్ లు జగన్ మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి లు ఆందోల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లోడి సతీష్ కుమార్, దుర్గారెడ్డి, దిగంబర్ రావు, నిమ్మ రమేష్, విశ్వాస్, డాకూర్ వెంకటేష్, కౌన్సిలర్స్, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మర్రి అరుణ, ఇతర ప్రజా ప్రతినిధులు, సర్పంచ్ లు, ముఖ్య నాయకులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# మంచి మనసున్న మారాజు మా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

- నీతి నిజాయితీకి మారుపేరు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
- రేవూరి జన్మదినం సందర్భంగా మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మహా అన్నదానం
- పరకాల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్

ప్రజాదివాస్

అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పరకాల నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్న మంచి మనసున్న మహారాజు మా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ కొనియాడారు. మంగళవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆత్మకూర్ మండలం నాగయ్యపల్లి గ్రామానికి చెందిన పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హన్మకొండ లోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో పిల్లలతో కలిసి భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంపిణి చేసిన అనంతరం రకరకాల స్వీట్లు తో పాటు అన్నదానం నిర్వహించారు. అనంతరం మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాయంలో పరకాల నియోజకవర్గాన్ని దోచుక తిన్నారు. దౌర్జన్యాలు దాడులతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న సమయంలో నేను మీకు అండగా ఉంటానని వచ్చిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి అంకితభావంతో నీతి నిజాయితీగా అభివృద్ధి చేస్తున్న మంచి మనసున్న ఎమ్మెల్యేను మరో పది సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా కొనసాగాలని మాదాసి శ్రీధర్ ఆశాభావం వ్యక్తం చేశారు. పరకాల



నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే రేవూరి వెంట అనునిత్యం ఉంటూ రేవూరి నాయకత్వాన్ని బలపరుస్తామని అన్నారు.

యొక్క కార్యక్రమంలో ఆత్మకూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తనుగుల సందీప్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుండెబోయిన శ్యామ్, మండల కార్యదర్శి మార్త కేదారి,గ్రామ అధ్యక్షులు కాసిం, యూత్ కాంగ్రెస్ నాయకులు కడబోయిన రాజ్ కుమార్, మహమ్మద్ కరీం, షరీఫ్, మాదాసి రాజు, మడిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలు మేకలకు సీజనల్ వ్యాధుల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి జిఎంపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు

ప్రజాదివాస్

పెనుబల్లి: వర్షాకాలం వాతావరణ మార్పుల కారణంగా గొర్రెలు మేకల్లో వివిధ రకాల సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున పశుసంవర్ధక శాఖ అధికారులు ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత కుప్పనగుంట్ల గ్రామంలో జిఎంపిఎస్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతి రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది రైతులు పశుపోషకులు గొర్రెలు మేకల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నారు ఈ సీజన్‌లో పశువులకు జ్వరం దగ్గు ముక్కు కళ్ల నుంచి స్రావాలు విరేచనాలు నోటి పుండ్లు చర్మంపై పొక్కులు వంటి లక్షణాలు కనిపించే అవకాశం ఉంది వ్యాధులు ఒక జంతువు నుంచి మరొకదానికి వ్యాపించే ప్రమాదం కూడా ఉంది అందువల్ల ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పి పి ఆర్ ఎంటరోటాక్సీమియా (ఇటీ) షీప్‌పాక్స్/గోట్‌పాక్స్ తదితర వ్యాధులకు అవసరమైన టీకాలు ఉచితంగా లేదా అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలి అలాగే నులిపురుగుల నివారణకు అవసరమైన డీవార్మింగ్ మందులను సకాలంలో అందించాలి వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్య సిబ్బందిని సంప్రదించి చికిత్స అందించేలా ప్రతి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన మందులు టీకాలు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు



**మా ప్రధాన డిమాండ్లు:**

గొర్రెలు మేకలకు సీజనల్ వ్యాధుల నివారణ టీకాలను వెంటనే అందించాలి
అవసరమైన డీవార్మింగ్ మందులు ఉచితంగా పంపిణీ చేయాలి
ప్రతి గ్రామంలో పశువైద్య శిబిరాలు నిర్వహించాలి వ్యాధులు ప్రబలిన ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేయాలి
పశువులు మృతి చెందిన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందించాలి
పశుపోషకులకు వ్యాధుల నివారణ పశువుల సంరక్షణపై అవగాహన కల్పించాలి ప్రభుత్వ పశువైద్య కేంద్రాల్లో అత్యవసర మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో ఉలాస భద్రయ్య నూనె వెంకటేశ్వరరావు గుంటూరు గోపాల్ రావు గోసు సైదులు ఉలాస గోపి తదితరులు పాల్గొన్నారు